## 24 నుంచి జనవరి 8 వరకు జిల్లాలో సిటీ పోలీసు యాక్ట్ అమలు : సిపి విజయ్‌కుమార్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్దిపేట జిల్లా పోలీసు కమిషనరేట్ పరిధిలో ఈనెల 24 నుంచి జనవరి 8 వరకు సిటీ పోలీసు యాక్ట్ అమల్లో ఉంటుందని సిపి ఎస్.ఎం.విజయ్‌కుమార్ మంగళవారం తెలిపారు. కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. ధర్నాలు, రాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించాలంటే ముందస్తుగా పోలీసు అధికారుల అనుమతి తీసుకోవాలన్నారు. బందల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి బెదిరింపులకు గురిచేసేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం కృషిచేస్తున్న పోలీసులకు అన్నివర్గాల ప్రజలు సహకరించాలన్నారు. అలాగే కమిషనరేట్ పరిధిలో డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయన్నారు. నిబంధలను ఉల్లంఘించి డిజె వినియోగించేవారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## అంతర్జాతీయ సదస్సుకు పొట్లపల్లి విద్యార్థి

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 23, ప్రభాతవార్త :**

భువనేశ్వర్ (ఒడిస్సా) లోని కళింగ విశ్వవిద్యాలయంలో అల్ ఇండియా పొలిటికల్ సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యం జరిగే 62వ అంతర్జాతీయ సదస్సులో 'భారత ప్రజాస్వామ్యానికి సవాళ్ల రాజకీయ పార్టీల పాత్ర' అనే అంశం పై ప్రసంగించే అవకాశం సిద్ధిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పొట్లపల్లికి చెందిన పరిశోధక విద్యార్థి కళ్లెపెల్లి ప్రశాంత్ కు దక్కింది. ప్రశాంత్‌కు గతంలో కూడా పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పలు అంశాల పై ప్రసంగించడం జరిగిందని, ప్రస్తుతం ప్రశాంత్ కాకతీయ విశ్వవిద్యాలయంలో రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరి రాంచంద్రం పర్యావేక్షణలో తెలంగాణలో షెడ్యూల్ తెగల రిజర్వేషన్ల ప్రభావం అనే అంశం పై పీహెచ్డి చేస్తున్నారు. ఈ నెల 27,28, తేదీలలో భువనేశ్వర్ (ఒడిస్సా)లోని కళింగ విశ్వవిద్యాలంలో పాల్గొని పరిశోధన పత్రాన్ని సమర్పించున్నారు. ఈ సందర్భంగా ప్రశాంత్‌ను హుస్నాబాద్‌కు చెందిన రాజనీతి శాస్త్ర అధ్యాపకులు పలువురు అభినందిస్తున్నారు.




సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హైమావతి

## ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించడంతో పాటు ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పని చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్, సిబ్బందితో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రిన్సిపల్స్,ఆధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్ట్‌పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్ట్ మీద ఎక్కువ ఫోకస్ పెట్టి చదివించాలని సూచించారు.జనవరి,ఫిబ్రవరి నెలలో బోర్డు పరీక్షల వరకు 50 రోజులు యాక్షన్‌ప్లాన్ తయారు చేయాలని పిల్లలకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థిని ప్రోత్సహించి చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఏడాది ఎక్కువ మొత్తంలో కళాశాలలో అడ్మిషన్లు వస్తాయని ఆది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ప్రిన్సిపల్స్, ఆధ్యాపకులు విధి ధర్మం సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని పలు జూనియర్ కళాశాలలో మేజర్, మైనర్ రిపేర్లు జనవరి 15లోగా పూర్తి చేయాలన్నారు. కళాశాలకు కావాల్సిన మౌలిక వసతలు కల్పించడానికి ప్రాధాన్యత ప్రకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో డిఐఈవో రవీందర్‌రెడ్డి, ఆయా కళాశాలల ప్రిన్సిపల్స్ పాల్గొన్నారు.

### ఉపాధి హామీ అమలు విధానాన్ని

## అధ్యయనం చేసిన రాజస్థాన్ అధికారులు



చేర్యాలలో రాజస్థాన్ రాష్ట్ర అధికారులు

**కంది, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అమలవుతున్న ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ విధానాన్ని అధ్యయనం చేసేందుకు రాజస్థాన్ నుంచి 33 మంది అధికారులు మంగళవారం తరలివచ్చి పరిశీలించారు. మండల పరిధిలోని చేరియాల గ్రామ పంచాయతీని సందర్శించి సర్పంచ్ రేఖ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులతో పలు విషయాలపై చర్చించి ఉపాధి హామి కింద చేపట్టే పనుల ప్రణాళిక, అమలు, పర్యవేక్షణ, కన్వార్జన్స్ అంశాలపై అవగాహన పొందారు. గ్రామంలో అమలవుతున్న అవెన్యూ ప్లాంటేషన్, ఇన్‌స్టిట్యూషనల్ ప్లాంటేషన్, నర్సరీ, శ్మశాన వాటిక, సెగ్రిగేషన్‌షెడ్, కమ్యూనిటీ ప్లాంటేషన్, సిసి రోడ్లు, పంచాయతీ కార్యాలయం, బృహత్ పల్లె ప్రకృతి వనం తదితరాలను పరిశీలించారు. మండల పరిధిలోని ఎర్దనూర్ గ్రమ పంచాయతీని సందర్శించి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్, అనుబంధ పథకాల కింద అమలవుతున్న హార్టికల్చర్ మామిడి తోట, పశువుల షెడ్ పనులను పరిశీలించారు. కార్యక్రమంలో అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పూజ, ప్లాంటేషన్ మేనేజర్ మణి కుమార్, ఎంపిడిఓ పి శ్రీనివాస్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, ఏపిఓ గురు పాదం, పంచాయతీ కార్యదర్శి సుధీర్‌రెడ్డి, ప్లా ఫ్యాకల్టీ డాక్టర్ అనురాధ, కోర్స్ టీం షేక్ ఆరిఫ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జిల్లా స్థాయి క్రీడలు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 23 (ప్రభాతవార్త):** పట్టణంలోని ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన జిల్లాస్థాయి క్రీడలు విజయవంతంగా ముగిసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్‌వి.కృష్ణారావు తెలిపారు. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా ఉన్న 16 ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. జిల్లాస్థాయి క్రీడా పోటీల్లో ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్, గజ్వేల్ పాత మెదక్ జిల్లా ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుందన్నారు. క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన కన్వీనర్లు డాక్టర్ బిట్ల వేణు, ఆర్.సారంగ పాణి, పరిపాలనా అధికారి టి.నరేందర్‌తో పాటు అన్ని కళాశాలల అధ్యాపకులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## చస్తాం కానీ సాగు భూములు ఇవ్వం

### -ప్రజాభిప్రాయ సేకరణలో ముక్తకంఠంతో రైతులు

### -సర్దిచెప్పినా సంతకాలు చేయని రైతులు

**ఝరాసంగం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సావనైనా సస్తాం కాని సాగు భూములు ఇచ్చేదిలేదని మండలపరిధిలోని ఎల్గోయి గ్రామ రైతులు ముక్తకంఠంతో తేల్చిచెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన జాతీయ పెట్టుబడుల ఉత్పాదక మండలి(నిమ్జ్) రెండో విడత భూసేకరణలో భాగంగా ఎల్గోయి పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మీబాయి అధ్యక్షతన మంగళవారం ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన 103 మంది రైతులకు చెందిన 195 ఎకరాల భూమిని సేకరించేందుకు నిర్వహించిన కార్యక్రమంలో తమ సారవంతమైన భూములను నీమ్జ్‌కు ఇచ్చేలి లేదని తెగేసి చెప్పారు. గతంలో 1800 ఎకరాలకు పైగా భూమిని పరిశ్రమలకు ప్రభుత్వం భూమిని తీసుకుని చేసిన హామీలను అమలు చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం అనంతరం తహసీల్దార్ తిరుమల రావు సభమినిట్స్‌ను రైతులకు వివరించారు.రైతులకు ఎంత సర్దిచెప్పినా ఒక్క రైతు భూమిని ఇచ్చేందుకు సంతకం చేయలేదు. కార్యక్రమంలో నీమ్జ్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, తహసీల్దార్ తిరుమలరావు, జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.



నీమ్జ్ భూసేకరణకు ఎల్గోయిలో ప్రజాభిప్రాయ సేకరణ దృశ్యం

# గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తిచేసి సస్యశ్యామలం చేస్తా

### రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 23, ప్రభాతవార్త**

త్వరలో గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తిచేసి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం హుస్నాబాద్‌లోని లక్ష్మీ గార్డెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. కార్యక్రమానికి హాజరైన మంత్రికి క్రైస్తవ మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ముందుగా క్రైస్తవులందరికి క్రిస్మస్ శుభాకాక్షలు తెలిపి ఆ భగవంతుని ఆశీర్వాదంతో ప్రపంచ వ్యాప్తంగా ప్రజలందరూ బాగుండాలని, శాంతియుతంగా ఉండాలని, ఒకరినొకరు ప్రేమించుకోవాలి అనే ఉద్దేశంతోనే ఏసు ప్రభు జన్మదినాన్ని జరుపుకుంటున్నామని గుర్తు చేశారు. ద్వేషబావలు లేకుండా మానవ జాతి ప్రశాంతంగా ఉండాలని మంచిని ప్రభువు నేర్పించారని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన నుండి క్రిస్మస్ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నామని గుర్తుచేశారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రితో కలిసి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నట్లు చెప్పారు. తెలంగాణ ప్రజా పాలన ప్రభుత్వంలో పరస్పరం మతాలను గౌరవించుకుంటూ మత విద్వేషాలు లేకుండా ఉందన్నారు. ఈ ప్రాంత క్రైస్తవుల కోరిక మేరకు హుస్నాబాద్‌లో రేపే శ్మశానవాటికకి సంబంధించిన స్థలం హద్దులు చూపెడతారని, హుస్నాబాద్ లో క్రైస్తవ కమ్యూనిటీ హాల్‌కి స్థలం చూపించి భవన నిర్మాణానికి 25 లక్షలు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. క్రైస్తవులు ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థనలు చేయాలన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఫాస్టర్‌లు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# పట్టుదలే విజయానికి ప్రథమ మెట్టు కావాలి

### ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ భారతి



భారతిని సన్మానించి జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**ములుగు, డిసెంబరు 23 (ప్రభాతవార్త):**

విద్యార్థులు తమపై తాము నమ్మకం ఉంచుకొని ఏకాగ్రతతో ముందుకు సాగుతూ పట్టుదలే విజయానికి ప్రథమ మెట్టు కావాలని ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ ప్రథమ మహిళ డైరెక్టర్ ఐఎఫ్ఎస్ భారతి ఆకాంక్షించారు. మంగళవారం ములుగులోని అటవీకళాశాల, పరిశోధన సంస్థను సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పరీక్షలు అనే ప్రయాణంలో ప్రతి దశలోను అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వాలని, విజయం అనేది విద్యార్థుల ఓపిక, పట్టుదల, అంకితభావంపై ఆధారపడి ఉంటుందన్నారు. మనం వెళ్లే దారిలో ఎదురయ్యే ప్రతి సవాలు మనిషి వ్యక్తిత్వాన్ని బలపరుస్తుందని సూచించారు. ఐఎఫ్ఎస్ అధికారుల విశిష్టతను వివరిస్తూ ఇది ప్రకృతిలో మమేకమై జీవిస్తూ అడవులను, వన్యప్రాణులను మరియు పర్యావరణ సమతుల్యతను కాపాడే గొప్ప పనిగా అభివర్ణించారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు ఆమె వృత్తిపరమైన అనుభవంతో స్పష్టతతో సమాధానం ఇచ్చారు. ఆమె చూపించిన మార్గదర్శకత్వం విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, కొత్త పట్టుదలను నింపిందని, ఎఫ్‌సిఆర్ఐ విద్యార్థులు ఆమె రాకతో ఎంతో స్పూర్తిని పొందారని, ఈ సదస్సు వల్ల భారత అటవీ సేవపై అవగాహన పెంచడమే కాకుండా వారి వృత్తి పట్ల ఒక బలమైన లక్ష్యాన్ని, అభిరుచిని రగిలించిందని ప్రధాన అటవీ సంరక్షణ అధికారి ప్రియాంక వర్గీస్ పేర్కొన్నారు. భవిష్యత్తు అటవీ అధికారుల ఆకాంక్షలను మరియు కలలను బలపరిచిన ఒక మైలురాయిగా ఈ కార్యక్రమం గుర్తుండిపోతుందని తెలిపారు. అనంతరం ఐఎఫ్ఎస్ ఇందిరాగాంధీ నేషనల్ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ భారతిని ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల డీన్ కృష్ణ, జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ప్రవీణ, డిప్యూటీ డైరెక్టర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక అక్రమ రవాణాను అరికట్టడంతో

## జిల్లా యంత్రాంగం విఫలం : ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

**మెదక్ ప్రభాతవార్త ప్రతినిధి**

మెదక్ మండలం హల్దీ వాగులో అధికార పార్టీ నాయకులు అక్రమంగా ఇసుకను తరలించడానికి నిరసిస్తూ మంగళవారం మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎం.పద్మదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, నాయకులు కంఠరెడ్డి తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు యం. అంజ గౌడ్, నాయకులు హల్దీవాగును సందర్శించారు. వాగులో క్వారీ ఏర్పాటు చేసుకొని ఇసుకను జహీరాబాద్ హైదరాబాద్ బీదర్ ప్రాంతాలకు తరలిస్తున్నారని, ఇక్కడున్న అధికారులు, పోలీసులు కాంగ్రెస్ నాయకులకు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. 21వ తేదీన కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చి ఇసుక రవాణాను, దందాను ఆపాలని కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదు. పంచాయతీ ఎన్నికలైన తర్వాత చర్యలు తీసుకుంటారని అనుకున్నాం. కానీ, ఇప్పుడు ఇంకా ఎక్కువ చేస్తున్నారు. నిజనిర్ధారణ కమిటీ మేం వస్తున్నామని తెలిసి, మమ్మల్ని రాకుండా అడ్డుకట్టలు వేసి, ఇబ్బంది పెట్టే ప్రయత్నం చేశారని చెప్పారు. మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను కలిసి వారు మాట్లాడారు. అక్రమ ఇసుక రవాణా చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇసుక అక్రమ రవాణాకు చర్య తీసుకోవాలని, లేనట్లయితే పెద్దఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు ఎం.లావణ్యరెడ్డి, మాజీ ఎంపీపీ కొత్తపల్లి కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పట్టణకన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు, మాజీ సర్పంచ్‌లు మాజీ ఎంపిటీసీలు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



హల్దీ వాగును సందర్శించిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యేలు




మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

## శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖది కీలకపాత్ర

### సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి బ్యూరో, డిసెంబరు 23, ప్రభాతవార్త:** సమాజంలో శాంతి, భద్రతలను నెలకొల్పడంలో పోలీసు శాఖ కీలక పాత్ర అని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. మంగళవారం సంగారెడ్డిలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వార్షిక నేర గణాంకన నివేదికను వివరించారు. ఎస్పీ పరితోష్ మాట్లాడుతూ 2025 సంవత్సరంలో జిల్లాలో మొత్తం 8,255 కేసులు నమోదు కాగా, గత ఏడాదితో పోలిస్తే 1 శాతం తగ్గుదల నమోదైందన్నారు. గ్రేవ్ కేసులు 28 శాతం తగ్గడం జిల్లా పోలీసుల సమర్థవంతమైన చర్యలకు నిదర్శనమని పేర్కొన్నారు.హత్యలు 32 శాతము తగ్గాయి,ఆస్తి కోసం హత్యలు 19 శాతము, తగ్గాయి,అత్యాచార కేసులు 21 శాతము తగ్గాయి అపహరణ కేసులు 39 శాతము పెరిగినట్లు తెలిపారు, నార్కోటిక్ అనాలసిస్ బ్రాంచ్ మరియు స్పెషల్ టాస్క్ ఫోర్స్ సమన్వయంతో 43 ఎన్‌డీపీఎస్ కేసులు నమోదు చేసి 786.63 కిలోల గంజాయి, 1040 గ్రాముల అల్ప్రాజోలం స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 2025లో సైబర్ నేరాల ద్వారా కోల్పోయిన రూ.34.64 కోట్లలో రూ.7.03 కోట్లు హోల్డ్ చేయడం జరిగిందన్నారు. ప్రజలను మోసాలకు గురికాకుండా"సైబర్ జాగ్రుకత దివాస్" కార్యక్రమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే,,రోడ్డు ప్రమాదాలు 4.2 శాతము తగ్గాయని ఎస్పీ తెలిపారు.గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో శాంతియుతంగా నిర్వహించబడినట్లు తెలిపారు.ఎన్నికల బందోబస్తుకు 1,300 మంది పోలీసు సిబ్బంది నియమించి, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత ఎన్నికలను నిర్వహించడం జరిగింది అన్నారు. .జిల్లాలో నేరాల నియంత్రణ సాధ్యమవుతుందని, శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

# 'మీ డబ్బు..మీ హక్కు'ను సద్వినియోగం చేసుకోవాలి

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్




మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, ప్రభాతవార్త ప్రతినిధి**

మీ డబ్బు.. మీ హక్కు కార్యక్రమాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు ఇచ్చారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల కోసం.. మీ డబ్బు.. మీ హక్కు.. ప్రత్యేక కార్యక్రమాన్ని ఆర్బీఐ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని ఆర్థిక సేవల విభాగం ఆదేశాలకు అనుగుణంగా.. మీ డబ్బు, మీ హక్కు.. అనే ఇతివృత్తంతో క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల సమస్యను పరిష్కరించేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించారని అన్నారు. మెదక్ జిల్లాలో 1,65,053 అకౌంట్లలో 21.32 కోట్ల రూపాయలు ఉన్నాయన్నారు.బ్యాంకు పొదుపులు, షేర్లు,డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితరాలను క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులు, బంధువులు, సమీప ప్రజలకు తెలియజేయాలని సూచించారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థికపరమైన ఆస్తుల వాస్తవ యజమానులు వాటిని పొందేందుకు.. బ్యాంకు శాఖ, భీమా సంస్థ, మ్యూచువల్ ఫండ్ సంస్థ, శిబిరంలోని స్టాక్ బ్రోకరేజీ సంస్థ, ఆన్‌లైన్ ద్వారా స్టాక్ బ్రోకర్‌లలో దేనినైనా సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ వివరాలు అందించి డబ్బులు పొందాలని పిలుపు ఇచ్చారు. కచ్చితంగా నామినీ వివరాలను ఆర్థికపరమైన లావాదేవీల్లో పెట్టాలని, అడ్రస్ మారితే బ్యాంక్ అధికారులకు తెలియజేయాలని సూచించారు. బ్యాంకుల్లో 10 సంవత్సరాలకు పైగా క్లెయిమ్ చేసుకోని డిపాజిట్ల వివరాలు ఆర్బీఐ ఉద్గమ్ వెబ్‌సైట్ ద్వారా పొందొచ్చని తెలిపారు. వివిధ బ్యాంకు లలో ఉన్న ఖాతాదారులకు ఈరోజు ఎస్‌బిఐ నుంచి 2.07 కోట్ల రూపాయలు, యూనియన్ బ్యాంక్ 1.05 కోట్ల రూపాయల పత్రాలు అందించారు. కార్యక్రమంలో ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయి కుమార్, డీజీఎం ఎస్బిఐ ఏవో భువనేశ్వరి, గోపాల కృష్ణన్, డిజియం ఎస్బిఐ నీలాక్షి సింగ్, ఏజిఎం ఎస్ఎల్బీసీ శ్రీహరి, ఏజిఎం యూబీఐ శ్రీనివాస్, ఎస్బిఐ ఆర్ఎం మారుతి, లీడ్ బ్యాంక్ మేనేజర్ బాపూజీ తదితరులు పాల్గొన్నారు.




క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి దామోదర్ రాజనర్సింహ

## ఇతర మతాలను గౌరవించాలి

### వైద్యఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట, డిసెంబర్ 23, ప్రభాతవార్త:** సమూజంలో శాంతి సామరస్యాలు వెల్లివిరియాలంటే ప్రతిఒక్కరూ ఇతరులకు సహాయం చేసే సేవా గుణాన్ని అలవర్చుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. మంగళవారం జోగిపేటలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎవరైనా దైవాన్ని కొలుస్తూ ఇతర మతాలను గౌరవించాలని సూచించారు. తమ ప్రభుత్వం అన్ని వర్గాల పండగలను గౌరవించి, ప్రభుత్వం తరపున అధికారికంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఏసు ప్రభువు చూసిన కరుణ, దయ మానవాళికి ఆదర్శమన్నారు. శాంతి, ప్రేమ, సేవాగుణానికి ఏసుక్రీస్తు ప్రతీక అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

### కెజిబివిలో మౌలిక సదుపాయాలకు

## రూ. 3 కోట్ల 58 లక్షలు మంజూరు

**అల్లాదుర్గం, డిసెంబరు 23, ప్రభాతవార్త :** అందోల్ నియోజకవర్గంలోని 7 కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలల్లో మౌలిక సదుపాయల ఏర్పాటుకు నాబార్డ్ సహకారంతో 3 కోట్ల 58 లక్షల రూపాయలు మంజూరయ్యాయని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా పేర్కొన్నారు. నియోజకవర్గంలోని అల్లాదుర్గం కేజీబీవికి 10 లక్షలు, రేగోడ్ పాఠశాలకు 33 లక్షలు, టేక్మాల్ పాఠశాలకు 42 లక్షలు, అందోల్ పాఠశాలకు 110 లక్షలు, పుల్‌కల్ పాఠశాలకు 42 లక్షలు, రాయికోడ్ పాఠశాలకు 60 లక్షలు, తాటిపల్లి పాఠశాలకు 61 లక్షలు మంజూరు చేస్తూ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయనున్నారు.

## నేడు నియోజకవర్గంలో ఎస్సీ కమిషన్ పర్యటన

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య బుధవారం కోహీర్ మండలం సజ్జాపూర్‌తో పాటు న్యాల్‌కల్ మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని సిద్ది వినాయక ఆలయంలో కొనసాగుతున్న జయంతి ఉత్సవాల్లో పాల్గొని దర్శనం చేసుకుంటారని అధికారులు పేర్కొన్నారు. ఉదయం 11 గంటలకు సజ్జాపూర్‌కు చేరుకుని గ్రామానికి చెందిన బేగరి రాములుకు చెందిన ధ్వంసమైన ఇంటిని పరిశీలిస్తారు. మధ్యాహ్నం 1 గంటలకు స్వయంభూ శ్రీ సిద్దివినాయకుడిని దర్శించుకుంటారని అధికారులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

**నర్సాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ప్రేమ విఫలమైందని మనస్థాపం చెందిప ఒక యువకుడు చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలంలోని పెద్దచింతకుంట గ్రామంలో మంగళవారం జరిగింది. ఎస్సై 2 జగన్నాథం కథనం ప్రకారం... పెద్ద చింతకుంట గ్రామానికి చెందిన విట్టల పుష్పమ్మ భాగయ్యలకు ఇద్దరు కుమారులు ఒక కూతురు. చిన్నకుమారుడు వితల వేణు(24) డిగ్రీ చదువుకున్నాడు. అనంతరం వ్యవసాయం పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వేణు ప్రతిరోజు మనసులో బాధపడుతూ ఉండేవాడని తెలిపారు. చిన్నకొడుకు వేణు పరిస్థితిని గమనించిన తల్లి పుష్పమ్మ ఎందుకు బాధపడుతున్నావురా అని కొడుకుని అడిగినట్లు తెలిపారు. నేను ఒక అమ్మాయిని ప్రేమించాను కానీ ఆమె ప్రేమించడం లేదని తల్లి పుష్పమ్మతో చెప్పి బాధపడ్డాడని తెలిపారు. ఈ క్రమంలో అతడు గాగిల్లాపూర్‌లోని ఒక ప్రైవేట్ ఫ్యాక్టరీలో పనిచేయడానికి వెళుతున్నాడు. ఈనెల 22 సోమవారం పనికి వెళుతున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లాడని తెలిపారు. మంగళవారం ఉదయం పెద్దచింతకుంట బస్టాండ్ వద్దగల చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. వేణుని గుర్తించి గ్రామస్తులు తల్లి పుష్పమ్మకు, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు సంఘటన స్థలానికి వచ్చి వేణు మృతదేహాన్ని చూసి బోరును విలపించారు. మృతుడి తల్లి పుష్పమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై 2 జగన్నాథం తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి జైలుశిక్ష

### -ఆరుగురికి రూ.51వేల జరిమానా

**గజ్వేల్, డిసెంబరు 23 (ప్రభాతవార్త):** రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మద్యం తాగి వాహనాలు నడిపే వారిని కట్టడి చేయడానికి ప్రతి రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులను నిర్వహించడం జరుగుతుందని ట్రాఫిక్ సిఐ మురళి పేర్కొన్నారు. కొన్ని రోజుల క్రితం గజ్వేల్‌లోని పలు ప్రాంతాలలో తనిఖీ చేయగా ఎనిమిది మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. వారిని మంగళవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ఎదుట హాజరుపరచగా విచారణ చేసి ఆరుగురికి రూ.51వేల జరిమానా, ఒకరికి రెండు రోజులు, మరొకరికి ఒక రోజు జైలుశిక్ష విధించినట్లు తెలిపారు. ఎవరైనా మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అదుపుతప్పి బోల్తా పడిన ట్రావెల్ బస్సు

### -పలువురికి తీవ్ర గాయాలు

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** కోహీర్ మండల పరిధిలోని కొత్తూర్(డి) గ్రామ శివారులోని జాతీయ రహదారిపై మంగళవారం తెల్లవారు జామున ముంబాయి నుంచి హైద్రాబాద్ వైపు వెళుతున్న (09 డిఎల్ 9918) ట్రావెల్ బస్సు డాల్ఫిన్ ట్రావెలర్ దాబా సమీపంలో బస్సును ఓవర్ టేక్‌చేసే సమయంలో రోడ్డు పక్కనగల గుంతలో పడిపోయి ప్రమాదానికి గురైంది. బస్సులో 33 మంది ప్రయాణిస్తుండగా ఒక ప్రయాణీకుడికి కాలు విరిగింది. బస్సు ప్రమాదానికి గురయినట్లు తెలుసుకున్న కోహీర్ ఎస్ఐ నరేష్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించి ప్రయాణీకులకు ఇతర బస్సులో హైదరాబాద్‌కు తరలించారు. సంఘటన స్థలాన్ని డిఎస్‌పి సైదా నాయక్, సిఐ శివలింగంలు సందర్శించారు.



బోల్తాపడిన బస్సును పరిశీలిస్తున్న డిఎస్‌పి, సిఐ

## ఘనంగా శ్రీరేణుక ఎల్లమ్మ బోనాలు



కోడూరులో బోనం ఎత్తిన మహిళలు

**పుల్‌కల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని కోడూరు గ్రామంలో మంగళవారం సట్టిని పురస్కరించుకుని శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారికి బోనాల ఊరేగింపు నేత్రపర్వంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని గ్రామస్థులు గ్రామంలో ప్రతి ఏడాది నిర్వహించే బోనాల ఉత్సవాలను ఈ మారు కూడా నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్‌నాయకులు నారాయణరెడ్డి, సర్పంచ్ అత్కూరి మల్లేశం, యువజనకాంగ్రెస్ నాయకులు అత్కూరి రవీందర్, నాయకులు రాజేందర్ రెడ్డి, దశరథ్‌రెడ్డి, సంగయ్య, ముత్యంగౌడ్, మల్లేశం పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ సమావేశాలను జయప్రదం చేయండి

**-జిల్లా కార్యదర్శి శివలింగం**




వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న టిఎస్‌యుటిఎఫ్ నాయకులు

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ఈనెల 28, 29 తేదీల్లో జనగామలో జరిగే టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర విద్యా సదస్సు, విస్తృత కమిటీ సమావేశాలను జయప్రదం చేయాలని టిఎస్‌యుటిఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి టి.శివలింగం, గజ్వేల్ మండల అధ్యక్షుడు టి.శ్రీనివాస్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. మంగళవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ఆవరణలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రవి అధ్యక్షతన జనగామలోని మాంగళ్య ఫంక్షన్‌హాల్‌లో ఈసమావేశాలు జరుగుతాయని తెలిపారు. భారత రాజ్యాంగ విలువలు, విద్య, ట్రంప్ సుంకాలదాడి కేంద్రప్రభుత్వం ఎలా ఎదుర్కొంటుంది, అసమానతలులేని విద్యారంగం అనే అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఈసమావేశాలకు తెలంగాణ రాష్ట్రమంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, దనసరి అనసూయ హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ రైతుకు సన్మానం

**నర్సాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్‌లో ఆయిల్ పామ్ రైతుకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈమేరకు నర్సాపూర్ మండల పరిధిలోని మల్పర్తి శివారులోగల తన పంటపొలంలో ఆయిల్‌పామ్ పంట వేసిన రైతు కుమ్మరి శంకరయ్యకు రైతు రక్షణ సమితీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాలచంద్ర శేఖర్, ఏవో దీపికలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ప్రతి ఒక్క రైతు ఆయిలపామ్ పంటపై దృష్టి సారించి ఈ ఆయిల్‌పామ్ పంటను వేసుకొని అభివృద్ధి చెందాలని వారు కోరారు. కార్యక్రమంలో రైతు రక్షణ సమితి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మిర్యాలచంద్ర శేఖర్, ఏవో దీపిక, ఆర్టికల్చర్ ఆఫీసర్ అజయ్, రైతు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేపపిల్లలతో ఆర్థికంగా అభివృద్ధి

**-మత్స్యశాఖ అధికారి సంతోష్**

**వెల్దుర్తి, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ప్రభుత్వం మత్స్యకారులకు అందిస్తున్న ఉచిత చేపపిల్లలతో ఆర్థికంగా అభివృద్ధిచెందాలని మత్స్యశాఖ అధికారి సంతోష్ అన్నారు. మాసాయిపేట మండలంలోని అక్కింపేట డ్యాంలో మంగళవారం అధికారులు 4లక్షల 50 వేల చేపపిల్లలను డ్యామ్‌లోకి వదిలారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మత్యకారులు చేపలని పెంచి ఆర్థికంగా ఎదగాలని ఆశించారు. వివిధరకాల చేపలను వదిలారు. కార్యక్రమంలో పరిసరప్రాంతం మత్స్యకారులు వెల్దుర్తి డైరెక్టర్ మల్లేశం, కృష్ణతోపాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు

**-పాల్గొని కేక్ కట్‌చేసిన ఎంపి శెట్కార్**



జహీరాబాద్‌లో క్రిస్మస్ కేక్‌ను కట్ చేస్తున్న ఎంపి సురేష్‌శెట్కార్

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పట్టణంతోని ఎస్వీ ఫంక్షన్ హాల్‌లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ ముఖ్య అతిథిగా హాజరైన క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి క్రిస్మస్‌కేక్‌ను కట్ చేసి క్రైస్తవుల నోటిని తీపిచేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ దేవుజా, తహసీల్దార్ పి.దశరథ్, ఆత్మ కమిటీ చైర్మన్ పి.రామలింగారెడ్డి, కాంగ్రెస్‌నాయకులు హన్మంతరావుపాటిల్, బిరేదార్ శ్రీనివాస్‌రెడ్డి, కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, కండెం నర్సింలు, పి.నరసింహారెడ్డి, నరేష్‌గౌడ్, ఫాస్టర్లు రవికుమార్, రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్నహస్త మిత్ర బృందం ఆర్థిక సహాయం

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామానికి చెందిన సల్లూరి మహేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న గజ్వేల్ ఆపన్నహస్త మిత్రబృందం సభ్యులు మంగళవారం గజ్వేల్‌లోని కార్యాలయం వద్దకు వారిని పిలిచి రూ.20వేల ఆర్థికసహాయాన్ని అందజేశారు. ఎవరైనా దాతలు సహాయం అందించాలనుకుంటే 9866814178 నెంబర్‌కు ఫోన్‌పే లేదా గూగుల్‌పే ద్వారా సహాయం చేసి మహేష్ కుటుంబానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపన్నహస్త మిత్రబృందం అధ్యక్షుడు పాశికంటి బాల చంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, కోశాధికారి కల్లూరి శ్యాంప్రసాద్, సహాయ కార్యదర్శి కొలిచెలిమె స్వామి, సభ్యులు రాణి, శైలజ, శిరీష, రాంబాబు, రాజు, బాబు, సత్యనారాయణ, శ్రీరామ్‌కృష్ణ, కనకరాజు, విశ్వేశ్వరరావు, రాంరెడ్డి, గ్రామస్థులు చంద్రశేఖర్‌రెడ్డి, కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాలకు చేయూత

**-హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ మేనేజర్ లక్ష్మీరామచందర్**

**హైదరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
సొంత గ్రామంలో తను చదువుకున్న పాఠశాల అయిన మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సూరారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు హైదరాబాద్ ప్రెస్ క్లబ్ మేనేజర్ లక్ష్మీరామచందర్ తన తల్లిదండ్రులు శామమ్మ, నరహరి జ్ఞాపకార్థంగా ఆర్వో మినరల్ వాటర్‌ప్లాంట్‌ను పాఠశాలకు అందజేసి, ప్రారంభించారు. అనంతరం పాఠశాలలో చదువుకుంటున్న 152మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్స్ అందచేశారు. కార్యక్రమంలో స్థానికసర్పంచ్ చిలుక నగరాజు, ఉపసర్పంచ్ మల్లేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, గ్రామప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పైడిపల్లి సర్పంచ్ ప్రమాణస్వీకార వేడుకల్లో ఎమ్మెల్యే



గెలుపొందిన అభ్యర్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పైడిపల్లి గ్రామ పంచాయతీ సర్పంచిగా ఎన్నికైన గీతరవి, ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల చేత అధికారులు ప్రమాణస్వీకారం చేయించే కార్యక్రమంలో నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శాలు వాతో గెలుపొందినవారిని సత్కరించి అభినందనలు తెలియజేసారు. తొలుత ప్రమాణ స్వీకారానికి విచ్చేసిన ఎమ్మెల్యే సంజీవరెడ్డిని శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. గ్రామస్థులు గీతరవి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి సమక్షంలో పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పైడిపల్లి గ్రామం నా సొంత గ్రామం అప్పట్లో నేను ఎంపిటిసిగా నిలబడ్డపుడు ఈ గ్రామం ఎంపిటిసిగా గెలిపించిందని, నాసొంత గ్రామంలో అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామాభివృద్ధి, ప్రజాసేవే లక్ష్యంగా సర్పంచ్ పనిచేయాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేయాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, శుభ్రత, విద్య, ఆరోగ్య రంగాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రజలనమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ గ్రామంలో ప్రధాన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని అలాగే గ్రామంలో రోడ్లు, డ్రైనేజీల సమస్యలు అన్నింటినీ ఒకటిగా పూర్తి చేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎడ్యుకేషన్ ఎక్స్‌లెంట్ అవార్డ్ అందుకున్న జిహెచ్ఎం మన్మధకిషోర్




అవార్డు అందుకుంటున్న మన్మధకిషోర్

**నారాయణఖేడ్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అత్యుత్తమ విద్యా ప్రగతిని సాధిస్తూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్ ప్రభుత్వ పాఠశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్నందుకు ఉమ్మడి మెదక్ జిల్లా ఉత్తమపాఠశాలగా ఎంపిక చేసి ఎడ్యుకేషన్ ఎక్స్‌లెంట్ అవార్డ్‌ను పాఠశాల హెచ్ఎం మన్మధకిషోర్‌కు అందజేశారు. హైదరాబాద్‌లో నోవాటెల్ కన్వెన్షన్‌లో ఏర్పాటు చేసిన అవార్డు కార్యక్రమంలో సిబిఐ మాజీ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ, కార్యక్రమ నిర్వాహకులు సంధ్యారాజగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడం గురుతర బాధ్యత అన్నారు. అందుకోసం ప్రతినిత్యం కృషి చేసిన ఉపాధ్యాయులను సమాజం గుర్తించి వారి అడుగుజాడలో విద్యార్థులు నడవాలి అన్నారు. నూతన టెక్నాలజీని విద్యార్థులకు అందించేలా ప్రతి ఒక పాఠశాల కృషి చేయాలన్నారు. ప్రత్యేకంగా నారాయణఖేడ్ ఉన్నత పాఠశాల ఎంపిక చేయడానికి 900మంది విద్యార్థులు ఉండడంతోపాటు వివిధ స్వచ్ఛంద సంస్థలతో పాఠశాల అభివృద్ధికి ప్రతినిత్యం కృషి చేయడం అన్ని రంగాలలో పాఠశాల ముందు ఉండడం కారణమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళి



నివాళులర్పించిన సర్పంచ్, ఉపసర్పంచ్ తదితరులు

**వర్గల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
వర్గల్ మండలం మజీద్‌పల్లి గ్రామంలో నూతన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లింగ చెన్నయ్య, ఉపసర్పంచ్ సలేంద్రి మహేష్‌లు మాట్లాడుతూ డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కును కల్పించిన మహోన్నత వ్యక్తి అని, వారి సేవలను మరువలేమని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోటిపట్ల లక్ష్మణ్, పంజాల భాస్కర్, లింగ బాలమణి, నాగిళ్ల వాణి, గాలం స్వామి, శిరిన్ సుల్తానా, పంపరి నాగరాజు, గోశిక సునీత, చిగురు కనకరాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**సదాశివపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని ఖమ్మంపల్లి సర్పంచ్ గుజ్జరి పాండు అన్నారు. జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గుజ్జరీ పాండు విద్యార్థులకు వాలీబాల్, వాలీబాల్ నెట్, బ్యాట్ బాల్, షటిల్, కాక్, స్కిప్పింగ్ రోప్, రింగ్స్ అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణిస్తూ పాఠశాలకు గుర్తింపు తీసుకురావాలన్నారు. చదువులో మంచిమార్కులు సాధించాలని సూచించారు. మంత్రి దామోదర రాజనర్సింహ, గ్రామపెద్దల సహకారంతో గ్రామాభివృద్ధికి కృషిచేస్తానన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంగమేశ్వర్, గుడ్డు పటేల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## చెరువులలో చేపపిల్లల విడుదల



మత్స్యసహకార సంఘు సభ్యులు

**చిలిపిచెడ్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ఫైజాబాద్ మత్స్యసహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దచెరువులో, చేరుకుంటలో చేపపిల్లలను విడవడం జరిగింది. పెద్దచెరువులో 84074 చేపలు, చేరుకుంటలో 69000 చేపపిల్లలు విడవడం జరిగింది. ఇందులో భాగంగా ఫీల్డ్ ఆఫీసర్ డేవిడ్ ముదిరాజ్, సంఘం గ్రామ అధ్యక్షులు మేకల జనార్ధన్ మత్స్యసహకార సంఘం అధ్యక్షులు పుట్టి కిష్టయ్య, కార్యదర్శి పుట్టి లక్ష్మణ్, సంఘసభ్యులు యాదయ్య, ఎంకె.విటల్ ఎం.సుభాష్, పుట్టి పెంటయ్య, పొట్టి వీరయ్య, 8వ వార్డ్‌మెంబర్స్ ఎం.సుభాష్ పుట్టి, గంగయ్య, ముప్పారం కిష్టయ్య, పుట్టి పెదలక్ష్మణ్, సంఘసభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ నూతన సర్పంచ్‌లకు సన్మానం

**నర్సాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన నూతన సర్పంచ్ లకు, ఉప సర్పంచ్‌లకు, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమం మాజీ మంత్ర హరీష్‌రావు చేతుల మీదుగా నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ మున్సిఫల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే సునీతారెడ్డి అధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం నిర్వహిస్తుండగా మాజీమంత్రి హరీష్‌రావు ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమం నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్స్‌లో ఉదయం 11:00గంటలకు ప్రారంభమవుతుందని పేర్కొంటూ ఇటీవల గెలిచిన బిఆర్ఎస్ సర్పంచులకు, ఉపసర్పంచ్, వార్డుమెంబర్‌లకు జరిగే సన్మాన కార్యక్రమం ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని, ముఖ్య అతిథిగా మాజీమంత్రి హరీష్‌రావు విచ్చేసి సన్మాన కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నర్సాపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ శ్రేణులు, కెసిఆర్ అభిమానులు, హరీష్ జన ప్రభంజనం, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరు కావాలని మాజీ మున్సిపల్‌చైర్మన్ అశోక్‌గౌడ్ కోరారు.

## గురుకులాల్లో సీట్ల భర్తీ కోసం ఉమ్మడి ప్రవేశపరీక్ష

**నర్సాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ, సాంఘిక సంక్షేమ, వెనుకబడిన తరగతుల, జనరల్ గురుకుల విద్యాలయాల సంస్థల పరిధిలోని మిగిలిన సీట్ల భర్తీ కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్షను 2026 ఫిబ్రవరి 22న నిర్వహిస్తున్నట్లు మెదక్ జిల్లా తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల సమన్వయ అధికారి ఈ.బలరాం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యాసంస్థల పరిధిలోని పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికిగాను 5వ తరగతి, 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీ కోసం ఈ ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విద్యాసంస్థల్లో చేరదలచిన విద్యార్థులు 2026 జనవరి 21 వరకు ఆఖరి తేదీ అని తెలిపారు. అర్హతగల విద్యార్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ దరఖాస్తుతోపాటు బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, విద్యార్థి ఫోటో, కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్, విద్యార్థి సంతకం కలిగి ఉండాలని ఆయన తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌ను సందర్శించాలని ఆయన సూచించారు. అర్హతగల విద్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని బలరాం సూచించారు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ

**నర్సాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు షూస్ అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి తారాసింగ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండలపరిధిలోని ఆద్మాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవిరాజ్ కృషితో నవీన్ ఈ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ తారాసింగ్ చేతుల మీదుగా విద్యార్థులందరికీ షూస్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి తారాసింగ్‌తోపాటు ఉపాధ్యాయులు తిరుపతిరావు, గోపి, వెంకటేశం, భైరవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యం

**-నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్**



ప్రదర్శనను తిలకిస్తున్న ఆర్డీవో మహిపాల్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ తదితరులు

**నర్సాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
పర్యావరణాన్ని ప్రకృతిని కాపాడడంలో విద్యార్థుల పాత్ర చాలా ముఖ్యమైనదని నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ జడ్‌పిహెచ్ఎస్ బాలుర పాఠశాలలో గ్రీన్ కార్ప్స్ వేస్ట్ టు వెల్త్ అనే అంశంపై ఎన్జీసి మెదక్ ఆధ్వర్యంలో నర్సాపూర్ డివిజన్లో జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఇందులో భాగంగా నర్సాపూర్ బాలుర పాఠశాలలో పర్యావరణ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ హాజరై విద్యార్థుల ప్రదర్శనలను తిలకించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రకృతిని కాపాడుకోవడానికి విద్యార్థులు పర్యావరణ స్పృహతో తమ అలవాట్లను మార్చుకుంటూ ప్లాస్టిక్‌రహిత సమాజం కోసం ఆరోగ్యకరమైన అలవాట్లను పాటించాలని సూచించారు. అంతేగాక మండల తహసీల్దార్ శ్రీనివాస్ కూడా ఈ ప్రదర్శనలను సందర్శించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్‌జిసి స్టేట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎం.రాజశేఖర్, ఎన్‌జిసి జిల్లా కోఆర్డినేటర్ ఎన్.శ్రీనివాస్ జిల్లా రిసోర్స్ పర్సన్ ప్రసన్నకుమార్‌లు విద్యార్థులు ఆరోగ్యకరమైన అలవాట్లతో ప్రకృతి పర్యావరణ పరిరక్షణలో చురుకుగా పాల్గొనాలని వారు విద్యార్థులకు సూచించారు.

అనంతరం ఈ ప్రదర్శనలో అత్యుత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులు జక్కపల్లి మోడల్‌స్కూల్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థిని భవానికి ప్రథమ బహుమతి రాగా, ద్వితీయ బహుమతి బి.వర్షిని, కె.శ్రీనివాసులకు వచ్చింది. తృతీయ బహుమతి ఐఆర్‌సి భవిత స్కూల్‌కు చెందిన మోడల్‌స్కూల్ చేగుంట శ్రావణికి దక్కింది. అదే విధంగా, ఉన్నత పాఠశాల ప్రథమ బహుమతి జడ్‌పిహెచ్ఎస్ శివంపేట సమీర్‌కు రాగా, ద్వితీయ బహుమతి జడ్‌పిహెచ్ఎస్ మాసాయిపేట పాఠశాల విద్యార్థి కృష్ణమనోహర్‌కు వచ్చింది. అలాగే తృతీయ బహుమతి జడ్పిహెచ్ఎస్ కౌడిపల్లి పాఠశాలకు శ్రీజకు దక్కింది. అంతేగాక ప్రశంసా బహుమతులు నర్సాపూర్ గీత హైస్కూల్ విద్యార్థినులు యశశ్రీ కీర్తన, నర్సాపూర్ జడ్‌పిహెచ్ఎస్ బాలుర పాఠశాలకు చెందిన రితిక, సకీనాలకు బహుమతులను ఎంఈఓ తారాసింగ్ ప్రధానోపాధ్యాయులు వీరేశం, సీనియర్ ఉపాధ్యాయులు సౌమ్యానాయక్ చేతులమీదుగా అందజేశారు.

## పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి

**-సర్పంచ్ పార్కల రామ్‌రెడ్డి**



సర్పంచ్ రామ్‌రెడ్డిని సన్మానిస్తున్న పాఠశాల ప్రధానోపాధ్యాయులు

**చౌటకూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని ప్రాథమిక పాఠశాలలో మౌలిక వసతుల ఏర్పాటుకు తనవంతు కృషిచేస్తానని సర్పంచ్ పార్కల రాంరెడ్డి అన్నారు. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన రాంరెడ్డిని పాఠశాల ఆవరణలో ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు గాజుల సుభాష్‌బాబు ఉపాధ్యాయులతో కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాలకు ప్రహరీగోడ, తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, మూత్రశాలలు లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని ప్రధానోపాధ్యాయులు సర్పంచ్ రామ్‌రెడ్డి దృష్టికి తీసుకురాగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. 5వ తరగతి వరకు విద్యను అందుకుంటున్న విద్యార్థులకు యూనిఫాం అందచేస్తానని సర్పంచ్ హామీచేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దమ్మి నాగరాణి కృష్ణ, వార్డు సభ్యులు చక్రపాణి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో సింగూరు విద్యార్థులు



జిల్లాస్థాయి పోటీల్లో ప్రథమస్థానంలో నిలిచిన సింగూరు విద్యార్థులు

**పుల్‌కల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని సింగూరు గురుకుల పాఠశాల విద్యార్థులు మునిపల్లి మండలంలోని లింగంపల్లి గురుకుల పాఠవాలలో ఈ నెల 15వ తారీఖు నుంచి 22వ తేదీ వరకు జరిగిన పిఎంశ్రీ జిల్లా స్థాయి పోటీల్లో సింగూరు విద్యార్థులు ప్రథమస్థానం దక్కించుకున్నారు. క్రీడా పోటీల్లో 44 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని పోటీపడ్డారు. వారంరోజుల పాటు వాలీబాద్, ఖో-ఖో, కబడ్డీ, ఫుట్‌బాల్, షాట్‌పుట్, 100 మీటర్ల పరుగుపందెం, లాంగ్ జంప్ క్రీడా పోటీలు కొనసాగాయి. సింగూరు విద్యార్థులు ఖో-ఖో పోటీల్లో పాల్గొని తమ సత్తాచాటి జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. ప్రతిభచాటిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ గౌతం ఆగమయ్య, ఫిజికల్ డైరెక్టర్ కృష్ణ, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

## యువకుడి హత్యకు నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

**కొడంగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** ఇటీవల బంగ్లాదేశ్‌లో హిందూ యువకుడైన దీప్‌చంద్‌ను అమానుషంగా హింసించి హత్య చేసినటువంటి సంఘటనకు నిరసనగా కొడంగల్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో వివిధ హిందూసంఘాల నాయకులు, ప్రజాస్వామ్యవాదులు కొవొత్తులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహిచారు. రోజురోజుకు బంగ్లాదేశ్‌లో హిందువులపైన జరుగు తున్నటువంటి అరాచకాలు వెంటనే ఆపాలని,వారి యొక్క మనప్రాణాలకు అకక్కడి ప్రభుత్వం రక్షణ కల్పించాలని ముక్తకంఠంతో హెచ్చరించారు.ఇట్టి దాడులను అపుటకు భారత ప్రభుత్వం కూడా గట్టి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో హిందువాహిని, విశ్వహిందూ పరిషత్, ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్, తపస్ సంఘాల నాయకులతోపాటు పట్టణవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సర్పంచ్ చొరవతో తీరనున్న నీటి సమస్య

**సంగాయపల్లిలో స్వంత నిధులతో నూతన బోరు ఏర్పాటు**

**కొడంగల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** మండలంలోని సంగాయపల్లిలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ హన్మయ్య చొరవతో తాగునీటి సమస్య తీరనుంది.గతకొంత కాలంగా గ్రామంలో తాగునీటి సమస్య ఏర్పడిన క్రమంలో సర్పంచ్ స్పందించి తన స్వంత నిధులతో నూతన బోరు మోటర్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం సొంత నిధులు రూ.65వేల ఖర్చుతో గ్రామంలోని పాఠశాల ముందు తాగునీటి సౌకర్యార్థం బోరు మోటర్‌ను అందించారు.సర్పంచ్ హన్మయ్య చొరవతో తాగునీటి సమస్య తీరనుందని గ్రామస్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ అంజి,పంచాయతీ కార్యదర్శి వసీం, మాజీ సర్పంచ్ భీమయ్య తదితరులున్నారు.

## గర్భిణీల విషయంలో వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**..మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ ఉమాగౌరి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 23, ప్రభాతవార్త :** గర్భిణీల విషయంలో వైద్య సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, హై రిస్క్ ఉన్న గర్భదారణ కేసులను ముందుగా గుర్తించాలని మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి సూచించారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని డిఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో జిల్లాలో ఇటీవల నమోదు అయిన 3మాతృ మరణాలపై గల కారణాలపై సమీక్ష సమావేశం జరిగింది. సమావేశంలో మాతృ మరణాలకు గల కారణాలపై సమగ్రంగా విశ్లేషణ చేశారు. గాజుల రామారం యుపిహెచ్‌సి, నారపల్లి పిహెచ్‌సి, చర్లపల్లి యుపిహెచ్‌సి పరిధిలోని మెడికల్ ఆఫీసర్ల, సిబ్బందితో విస్తృతంగా చర్చించటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి.ఉమాగౌరి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలను నమోదు చేసే దశలోనే హైరిస్క్ గర్భధారణ కేసులను ముందుగా గుర్తించి తగిన బర్త్ ప్లానింగ్‌చేసి నిరంతర ఫాలో అప్ నిర్వహిస్తే మాతృమరణాలను నివారించవచ్చని అన్నారు. విషయంలో వైద్య సిబ్బంది అందరు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం చేస్తే సంబంధిత అధికారులపై కఠినచర్యలు తీసుకోవటం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ సమావేశంలో వైద్యులు డాక్టర్ మాధవిలత, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ గీత, డాక్టర్ సత్యవతి, డాక్టర్ లావణ్య, డాక్టర్ కౌశిక్, వసంత డిప్యూటీ డెమో, సునంద సెక్షన్ ఇంచార్జి, సంబంధిత కేసులకు సంబంధించిన డాక్టర్లు, సూపర్ వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు నట్టల నివారణ వేయించాలి

**-పశువైద్యాధికారిణి డాక్టర్ గీత**

**మోమిన్‌పేట్, డిసెంబరు 23. ప్రభాతవార్త:** నేటి నుండి ఈ నెల 31 వరకు మూగజీవాలకు నట్టల నివారణ మందు తప్పకుండా వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారిని డాక్టర్ గీత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గొర్రెలు, మేకలు గల రైతులు మూగజీవాల పట్ల అప్రమత్తంగా ఉండి ముందస్తు టీకాలు వేయించుకోవాలని సూచించారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి, ఎన్కతల, మొరంగ పల్లి, మేకవనంపల్లి, చిమల్దరి, గ్రామంలలో గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందులు వేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ కొసిగి శివకుమార్ పశు వైద్య సిబ్బంది, గోపాల్ మిత్రలు, కాపాలాదారులు తదితరులు పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న హరీష్‌రావు

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్, బిజెపి నాయకులు

**నంగునూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గట్ల మల్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చామంతుల అశోక్, బిజెపి మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌లు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు సమక్షంలో ఆయా పార్టీలకు రాజీనామా చేసి మంగళవారం గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి హరీష్‌రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. పార్టీ పటిష్టత కోసం మరింత కృషి చేయాలన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి




మాట్లాడుతున్న దాసరి ప్రశాంత్

**చేర్యాల, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి రంగు రాజమల్లును ఉద్యోగం నుంచి తొలగించాలని డివైఎఫ్ఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం చేర్యాల పార్టీ కార్యాలయంలో దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ మద్దూరు మండలంలోని లద్నూరు ప్రైమరీ పాఠశాలలో విద్యను బోధిసున్న రంగు రాజమల్లు జనగామ జిల్లా కేంద్రంలో ఉంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ పాఠశాలకు సమయానికి రాకుండా కాలం గడుపుతున్నాడని ఆరోపించారు. విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేస్తూ అక్రమ మార్గంలో డబ్బులు సంపాదిస్తున్నాడని చెప్పారు. అంతే కాకుండా మరి కొంతమంది సంతకాలను పోర్జరీ చేసి చెక్కులను బ్యాంక్‌లలో వేసుకున్నాడని తెలిపారు. జిల్లా కలెక్టర్ స్పందించి అతనిపై పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా నాయకులు స్వర్గం శ్రీకాంత్, తడూరి ప్రవీణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

## కేవల్ కిషన్ ముదిరాజ్ పోరాటం దేశానికి ఆదర్శం

### ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జంగిటి శ్రీనివాస్ తదితరులు

**చిన్నకోడూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కేవల్ కిషన్ ముదిరాజ్ పోరాటం దేశానికి ఆదర్శమని ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ అన్నారు. చిన్నకోడూరులో మంగళవారం సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్‌ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు యామధర్మ ఆధ్వర్యంలో పోరాట యోధుడు కేవల్ కిషన్ ముదిరాజ్ జాతర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ సందర్భంగా జంగిటి శ్రీనివాస్ మాట్లాడుతూ సమ సమాజ నిర్మాణానికి కేవల్ కిషన్ సాయుధ పోరాటంలో ముఖ్య భూమిక పోషించారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవల్ కిషన్ జాతరకు పెద్దపీట వేస్తే నేటీ కాంగ్రెస్ సర్కార్ పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్యక్రమంలో యాట సత్యలక్ష్మీ యాదగిరి, మిద్దె రవి, వెల్కటూర్ శ్రీకాంత్, గొడుగు శ్రీనివాస్, గాడిచర్ల నాగరాజు, ఇట్టబోయిన బాబు, ఎయ్య రాజయ్య, కొత్త బాల్‌రాజ్, గంట శ్రీశైలం పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేస్తా : సర్పంచ్ శ్రీనివాస్



సర్పంచ్ శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

**చిన్నకోడూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చిన్నకోడూరులో విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్‌గా ఎన్నికైనా ఇట్టబోయిన శ్రీనివాస్, ఉపసర్పంచ్ కన్నారెడ్డిలను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా ఇట్టబోయిన శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పానుగంటి శారదరమేష్, మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, విజయ్, రామచంద్రం, కోటి తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై వినతిపత్రం అందజేత

**మిరుదొడ్డి, డిసెంబరు 23, ప్రభాతవార్త :** జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతు రక్షణవేదిక, అందె డెవలప్‌మెంట్ ట్రస్ట్, సర్పంచ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో వ్యవసాయాధికారి మల్లేశంను కలిసి వ్యవసాయరంగా సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతులకు డ్రిప్, స్ప్రింక్లర్లు, టార్పాలిన్ కవర్లు, స్ప్రేపంపులతోపాటు ఇతర వ్యవసాయ పనిముట్లు సబ్సిడి రూపంలో అందజేయాలని కోరారు. వ్యవసాయంలో లాభసాటిగా ఉండాలంటే నాణ్యమైన విత్తనాలు అందించి ఎక్కువ దిగుబడి పెంచే విధంగా రైతులకు అవగాహన తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతి పేద రైతుకు ఆవులు, గేదెలను అందించి పాడిపరిశ్రమను పెంపొందించాలన్నారు. రైతులు వేసిన పంటలకు పంటల భీమా సౌకర్యం కల్పించాలని బీమాపై గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఇటీవల ప్రభుత్వం తీసుకవచ్చిన యాప్ ద్వారా రైతులకు స్మార్ట్ ఫోన్ అందుబాటులో లేక ఇతర సైబర్ నేరగాళ్ల మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కదారి యాదగిరి, రైతు రక్షణ వేదిక అధ్యక్షులు అందె ప్రవీణ్, గ్రామ అభివృద్ధి ట్రస్ట్ సభ్యులు వారల రాజుకుమార్, సంతోష్‌కుమార్, ఉప సర్పంచ్ మాట్ల పరశురాములు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయాధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

# పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**బెజ్జంకి/చిన్నకోడూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను పరిశీలించారు. అనంతరం అటెండెన్స్ రిజిస్టర్ తనిఖీ చేసి రిజిస్టర్‌లో ల్యాబ్ టెక్నీషియన్, ఎంపిఎచ్ఓ అటెండర్ సంతకాల చేయలేదని ఆరా తీయగా ల్యాబ్ టెక్నీషియన్, ఎంపిఎచ్ఓ సెలవులో ఉన్నారని అటెండర్ రాత్రి సమయాల్లో డ్యూటీ చేస్తారని మెడికల్ ఆఫీసర్ కలెక్టర్‌కి తెలపగా లీవ్ లెటర్ చెక్ చేశారు. రిజిస్టర్‌లో ఎవరెవరూ ఎన్ని సెలవులు వాడుకున్నారో లెక్కించి బలమైన కారణం ఉంటే లీవ్ లెటర్ పెట్టి పై అధికారి అనుమతి తర్వాతే సెలవు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఓపి రిజిస్టర్ వెరిపై చేస్తూ 24 గంటలు పిహెచ్‌సి పని చేస్తున్నందున ప్రతి ఒక్క రోగి వివరాలను రిజిస్టర్‌లో రాయాలని మెరుగైన వైద్యం



పిహెచ్‌సిని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

అందించాలని మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని ఆదేశించారు. పోషక విలువలుగల పదార్థాలను తీసుకోవాలని నీరు ఎక్కువగా తాగాలన్నారు.

**చిన్నకోడూరులో...**

మండల పరిధిలోని కస్తూరిపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హైమావతి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కొత్తగా ఈ ఏడు ప్లే స్కూల్‌లో ఎంపిక చేసి పిల్లలకు ఆడుకోవడానికి అందించిన ఆట వస్తువులను ఎలా ఉన్నాయి ? ఆడుకుంటున్నారా అని పిల్లలను పలకరించారు. అన్ని ఆట వస్తువులతో పిల్లలను ఆడించాలని వస్తువుల నాణ్యతపై ప్రిన్సిపల్‌తో ఆరా తీశారు. పాఠశాల ప్రాంగణం మొత్తం కలియ తిరిగారు. వంట గదిలో ఆహార పదార్థాలను తనిఖీ చేశారు. రోజు కామన్ డైట్ మెనూ పాటించాలని పిల్లలకు రుచికరంగా వండాలని సిబ్బందిని ఆదేశించారు. కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. పిల్లలకు ఆకుకూరలతో ఎక్కువ పోషకాలు అందుతాయని తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు పిల్లలు వెళ్లకుండా గ్రామస్తులను ఒప్పించి పాఠశాల వాతావరణం ఒక కార్పొరేట్ స్థాయిగా తీర్చిదిద్దిన హెచ్ఎం రవీందర్‌రెడ్డిని అభినందించి ఇలాగే పాఠశాలను మరింత అభివృద్ధిలోకి తేవాలని సూచించారు. పాఠశాలకు అదనపు గదులు కావాలని అడగగా తప్పకుండా మంజూరు చేయిస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు పంపిణీ

**నంగునూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** గొర్రెలు, మేకలకు నట్టల మందు వేయించాలని పాలమాకుల సర్పంచ్ ఓజయ్య అన్నారు. మంగళవారం పాలమాకుల గ్రామంలో డాక్టర్ ప్రశాంత్‌రెడ్డితో కలిసి గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందు వేశారు. ప్రతి ఒక్కరూ డాక్టర్ సూచన మేరకు గొర్రె, మేకలకు నట్టల నివారణ మందు వేయించాలన్నారు. అనంతరం డాక్టర్ ప్రశాంత్‌రెడ్డి బద్దిపడగ, తిమ్మాయిపల్లి, గట్లమల్యాల, మగ్దుంపూర్ గ్రామాలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లతో కలిసి నట్టల నివారణ మందు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గొర్ల సహకార సంఘం నాయకులు వేణు చక్రవర్తి, ఐలయ్య, కొమురయ్య, రాజయ్య, ఉప సర్పంచ్ చంద్రం, వార్డు సభ్యులు అంజనేయులు, రాకేష్, రాజు, ఆయా గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, పశువైద్య సిబ్బంది యాదగిరి, సయ్యద్‌బాషా, రాజశేఖర్, నరేష్, అజీజ్, రవి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరు మండల కేంద్రంలో పశువర్థకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు నట్టల నివారణ మందులను సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ గొర్రె కాపరులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి మంజుల, ఉప సర్పంచ్ కన్నారెడ్డి, పశువైద్య సిబ్బంది రవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

**సిద్దిపేట అర్బన్‌లో...**

నట్టలను నివారించడంలో గొర్రెలమేకల పెంపకందారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మిట్టపల్లి సర్పంచ్ చింత శ్రీనివాస్ అన్నారు. మండల పరిధిలోని మిట్టపల్లిలో మంగళవారం గొర్రె మేకలకు నట్టల నివారణ మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా జీవాలపట్ల ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకొని డాక్టర్ సలహాలు సూచనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి, ఉప సర్పంచ్, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

**మర్కుక్‌లో...**

**మర్కుక్, డిసెంబరు 23 (ప్రభాతవార్త):** గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులను వేయించాలని మర్కుక్ సర్పంచ్ రాణి మల్లేష్ అన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ కోసం ప్రత్యేక వైద్య శిబిరం మర్కుక్‌లో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో సర్పంచ్ రాణి మల్లేష్ పాల్గొని మేకలు, గొర్రెలను నట్టల నివారణ మందును వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్న నట్టల నివారణ మందులను గొర్రెలు, మేకలకు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సాయిని మహేష్, మాజీ సర్పంచ్ భాస్కర్, వార్డు సభ్యులు జితేందర్‌రెడ్డి, కల్పన రాజు, దివ్య శేఖర్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, అంజిరెడ్డి, బాపురెడ్డి, సంజీవరెడ్డి, పాపయ్య, పశువైద్య సిబ్బంది, రైతులు, గొర్రెల కాపరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌పామ్ సాగుతో అధిక లాభాలు

**నర్సాపూర్ రూరల్, డిసెంబరు 23 ప్రభాతవార్త:** మండలంలోని మాల్పర్తి గ్రామంలో శంకరయ్య 3.20 ఎకరాల క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలను నాటడం జరిగింది. ఈ పంట సాగులో ప్రభుత్వం సబ్సిడీ రూపంలో రూ. 200 ఉన్న మొక్కలకు రూ. 20 అందజేయడం జరుగుతుంది. డ్రిప్ సబ్సిడీ ఎస్సీ ఎస్టీ రైతులకు 100 గానూ జనరల్ రైతులకి 90 వరకు రాయితీ ఇస్తున్నది. ఆయిల్ పామ్ వేసుకోవడం వలన మంచి రాబడి పొంది రైతులు అభివృద్ధి చెందడానికి వీలవుతుంది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి దీపిక, హార్టికల్చర్ ఆఫీసర్ సంతోష్, లీవ్ ఫామ్ రిసోర్సెస్ కంపెనీ టెక్నికల్ పర్సన్ అజయ్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫర్టిలైజర్ యాప్‌పై రైతులకు అవగాహన

**సిర్గాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** యూరియాను రైతులు కొనుగోలు చేసేందుకు అవస్థలు పడకుండా ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇంటి నుంచే కొనుగోలు చేయవచ్చని ఏడిఏ నూతన్‌కుమార్ సూచించారు. మండల పరిధిలోని ముబారక్‌పూర్‌లో మంగళవారం రైతులకు ఫర్టిలైజర్ యాప్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతులు ఇంటినుంచే స్లాట్ బుక్ చేసుకున్న ఒక రోజు వ్యవధిలో సంబంధిత ఫర్టిలైజర్ దుకాణంలో యూరియాను అందుకోవచ్చన్నారు. రైతులు తమ ఫోన్‌లో ప్లే స్టోర్ నుంచి అప్లికేషన్ ఓపెన్ చేసి ఫర్టిలైజర్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నూతన్ కుమార్ సూచించారు.

## వరంగల్‌లో పిడిఎస్‌యు మహాసభలు

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:** వరంగల్ జిల్లాలో జనవరి 5, 6,7వ తేదీలలో నిర్వహించనున్న పిడిఎస్‌యు రాష్ట్ర 23వ మమాసభలను విజయవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్ష, కార్యదర్శులు ఎండి ఇస్మాయిల్, గోపాల్ పిలుపునిచ్చారు. మంగళవారం జహీరాబాద్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, శిరీష, మహేశ్వరి, నేహా, పరశురా, గణేష్ పాల్గొన్నారు.




రాష్ట్ర మహాసభల వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విద్యార్థి నాయకులు



నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

## సెయింట్ మేరీస్‌లో క్రిస్మస్ వేడుకలు

**గజ్వేల్, డిసెంబరు 23 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ మేరీస్ విద్యానికేతన్ హైస్కూల్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలను పాఠశాల డైరెక్టర్ థామస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కాట రాయప్ప మాట్లాడుతూ యేసు బోధించిన ప్రేమ, శాంతి ,కరుణ అందరు అలవర్చుకోవాలని, క్రిస్మస్ పండుగ ద్వారా మానవులు ఇతరులను క్షమించే గుణం, సహాయం చేసే వ్యక్తిత్వం, వినయం, త్యాగం, సహనం అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. కష్టపడి చదివి క్రమశిక్షణగా ఉంటూ తల్లిదండ్రులను గౌరవిస్తూ ఉపాధ్యాయులు చెప్పిన విషయాలను అర్థం చేసుకొని భవిష్యత్తులో మంచి మార్గంలో నడవాలని తెలిపారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి.

## ధర్నాను జయప్రదం చేయాలి

### సిఐటియు సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు



మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందిస్తున్న సిఐటియు నేతలు, ఆశవర్కర్లు

**పటాన్‌చెరు, డిసెంబరు 23, ప్రభాతవార్త :** ఆశవర్కర్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 27న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం పటాన్‌చెరులోని ఆర్ హెచ్ సి వద్ద ధర్నా నిర్వహించి మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆశవర్కర్లకు ఫిక్స్డ్ వేతనం కింద రూ.18 వేలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశవర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించడం లేదని. అందుకోసం ఆశ వర్కర్ల అందరిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా లెప్రసీ సర్వే చేస్తున్న సర్వే చేసిన సంక్షేమ పథకాలకు డబ్బులు ఇవ్వడం లేదని, అనేకమంది ఆశ వర్కర్లు స్థానిక సంస్థలఎన్నికల్లో విధులు నిర్వర్తిస్తున్న , నేటికీ డబ్బులు చెల్లించకుండా నిరక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. ఆశ వర్కర్లకు ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గత అనేక సంవత్సరాలుగా ఆశావర్కర్లు ఆందోళన చేస్తున్న గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆశవర్కర్లను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు స్వప్న, పద్మ ఇతర ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## తాగునీటికి రూ. 3 కోట్లు మంజూరు

**రామచంద్రాపురం, డిసెంబరు 23, ప్రభాతవార్త:** బిఈమెక్ సొసైటీ కాలనీ వాసులకు తాగునీరు అందించేందుకు జలమండలి రూ. 3 కోట్ల చెక్కును సొసైటీ ప్రతినిధులు అందచేశారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో బిహెచ్ఈఎల్ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుఉలు బిఈమెక్ సొసైటీ పేరుతో గృహాలను నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. మంచినీతి కొరకు జలమండలికి ధరఖాస్తు చేసుకోగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి చొరవతో 3కోట్ల 80లక్షల రూపాయలను చెల్లించాలని, అందులో 86 లక్షలు ఇంప్రూవ్‌మెంట్ చార్జీలు కట్టాలని, నీటి పన్నులు అందచేశారు. ఇంప్రూవ్‌మెంట్ చార్జీలు తగ్గించాలని ఎమ్మెల్యే జలమండలి ఎండి అశోక్‌రెడ్డికి కలిసి వినతి చేయగా అధికారులు స్పందించి రూ. 86 లక్షలను తగ్గించారు. నియోజకవర్గంలోని ప్రతికుటుంబానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు చిట్టి ఉమేష్, అసోసియేషన్ అధ్యక్షులు శివనారాయణ, ప్రధాన కార్యదర్శి సంజీవ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



రూ. 3 కోట్ల చెక్కును ఎమ్మెల్యేకు అందచేస్తున్న సొసైటీ ప్రతినిధులు

# హుస్నాబాద్‌ను జిల్లా చేయాలి

### ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్

**హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 23, ప్రభాతవార్త** జిల్లాల పునర్విభజనలోభాగంగా మూడు ముక్కలైన హుస్నాబాద్ నియోజకవర్గంలోని 7 మండలాలతోపాటు మరో తొమ్మిది మండలాలను కలుపుకుని జిల్లా కేంద్రంగా చేయాలని ముదిరాజ్ మహాసభ హుస్నాబాద్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ అంటేనే పోరాటాల ఖిల్లా అని, ఉద్యమాల గడ్డ అని, ఏ ఉద్యమమైన హుస్నాబాద్ నుంచి మొదలైన సందర్భాలు ఉన్నాయన్నారు. పొట్లపల్లిలో స్వయంభు రాజరాజేశ్వర దేవస్థానం, ఉమ్మాపూర్ గుట్టల్లో బయన్నదేవుడితో పాటు కొత్తకొండ వీరభద్రస్వామి మరోవైపు సమ్మక్క సారలమ్మ, సర్వాయి పాపన్న ఈ విధంగా ఇంకా ఎన్నో దేవస్థానాలు పుణ్యక్షేత్రాలతో పాటు ఆసియా ఖండంలో అతిపెద్దదైన స్తూపం, ఉమ్మాపూర్ గుట్టల్లో వెనుకటి ఆనవాళ్లు పెద్ద పెద్ద రాళ్లతో నిర్మించబడిన గోడలు, హుస్నాబాద్ ఎల్లమ్మ జాతర రాయికల్ వాటర్ ఫాల్స్, గట్ల నర్సింగాపూర్ లక్కాకులమ్మ దేవత, ఆహ్లాదకరమైన గుట్టలు ఎటు చూసినా కరీంనగర్, సిద్దిపేట, హనుమకొండ ఇలా మూడు జిల్లాలకు 40కిలోమీటర్ల దూరంలో ఉంటుదని, ఈ ప్రాంతంలో ఎక్కువగా హరిజన, గిరిజన ప్రజలు నివాసం ఉంటారని, ఇక్కడ ప్రజలు అనారోగ్యంతో బాధపడితే 40 కిలోమీటర్ల దూరంఉన్న మూడు జిల్లాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ప్రమాదం ఎక్కువైతే మధ్యలో మృతి చెందే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. పిల్లలు పై చదువుల కోసం మూడు జిల్లాలకు వెళ్తున్నారని, ఇక్కడ నుండి ప్రయాణం చేసి పాఠశాలకుగాని కళాశాలలకు గాని వెళ్లాలంటే సమయం లేక ఎక్కువ మంది విద్యార్థులు హాస్టళ్లలోఉంటూ ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు.

ఈ ప్రాంత రైతులు పండించిన అనేక రకాల పంటలను అమ్ముకోవాలంటే వాహన సదుపాయం లేక దగ్గరలో ఉన్న దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారని ఇలా చెప్పుకుంటూ పోతే విద్య, వైద్యం, ఉపాధి లేక ఎన్నో అవస్థల పాలవుతున్నారని వివరించారు. ఈ ప్రాంత ప్రజల సమస్యలను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టిలో పెట్టుకొని హుస్నాబాద్‌ను కరీంనగర్ జిల్లాలో కలపకుండా కరీంనగర్ జిల్లా నుంచి మూడు మండలాలు, సిద్దిపేట జిల్లా నుంచి మూడు మండలాలు హన్మకొండ జిల్లా నుంచి మూడు మండలాలు తీసి హుస్నాబాద్‌లో ఉన్న ఏడు మండలాలను కలుపుకొని 16 మండలాలతో హుస్నాబాద్‌ను జిల్లా చేసినట్లయితే ఎవరికి ఏ నష్టం జరగకుండా హుస్నాబాద్ జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు.

## 25న మహా మండల పడిపూజ

**చేర్యాల, డిసెంబరు 23, ప్రభాతవార్త :** పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 25న మహా మండల పడిపూజ శాంతి స్వరూపులు రాజు గురుస్వామి ముస్తాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తాటిపెల్లి ఆంజనేయులుగుప్త మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 10 గంటలకు మూలవిరాట్‌కు పంచామృత అభిషేకం, అనంతరం లక్ష పుష్పర్చన, సాయంత్రం 6. 30 గంటలకు తిరు దీపారాధన హరిద్రా గణపతి పూజ, రాత్రి 8 గంటలకు వివిధ రకాల సుగంధ ద్రవ్య షతౌషధీ సహిత మహా బలాభిషేకం, రాత్రి 10 గంటలకు మహా నివేదన, పడి హారతి పూజా కార్యక్రమలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య అనుభూతిని పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు.

## ఘనంగా వినియోగదారుల దినోత్సవం

**హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 23,ప్రభాతవార్త :** హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వినియోగదారులు చట్టాలు, హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలని, తూనికలు, కొలతలు, కల్తీ, సైబర్ నేరాలు మొదలగు విషయాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. 1986 వినియోగదారుల రక్షణ చట్టం అమలును పురస్కరించుకొని డిసెంబర్ 24న జాతీయ వినియోగదారుల దినోత్సవం జరుపుకుంటామని, ఆధునిక కాలంలో సైబర్ మోసాల వలన నిరక్షరాస్యులు ముఖ్యంగా గ్రామీణ యువత మోసపోతున్నారన్నారు. వినియోగదారుల ఫోరంల ద్వారా న్యాయం పొందవచ్చునని, వారి రక్షణకై ప్రభుత్వం కలిగిస్తున్న అనేక చట్టాల పట్ల అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించిన పందిళ్ళ శంకర్ నాణ్యత ప్రమాణాలను సూచించే అగ్‌మార్క్, హాల్‌మార్క్ గురించి తెలుపుతూ వినియోగదారుల భద్రతకై చేసిన రేరా చట్టం, ఐఆర్‌డిఏఐ చట్టం, వివిధ రకాలైన సైబర్ చట్టాల గురించి అవగాహన కలిగించారు. వినియోగదార క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్‌ను నిర్వహించి బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వినియోగదారుల క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోళి వ్యవహరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనిల్ కుమార్, బాలరాజు, నైనా దేవి, అనిత, షబీ ఫాతిమా, విజయ, సుధా మాధురి, రాజ్యలక్ష్మి, లక్ష్మి, శ్రీనివాస్, రమేష్, మజీద్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**సిద్దిపేట రూరల్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** జిల్లా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం అగర్వాల్ కంటి వైద్యశాల సహకారంతో నీటిపారుదలశాఖ ఉద్యోగులకు సిద్దిపేట వలయ అధికారి కార్యాలయం పల్లగుట్టలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కంటి వైద్య శిబిరంలో నీటిపారుదలశాఖ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కంటి పరీక్షలు చేయించుకున్నారు. నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి తగిన వైద్య సలహాలు అందించారు. కార్యక్రమంలో నీటిపారుదల శాఖ వలయ అధికారి సుధా కిరణ్, కార్యనిర్వాహక ఇంజనీర్లు గోపాల కృష్ణరావు, జె.రమేష్, జిల్లా ఉద్యోగుల సంఘం కార్యదర్శి కోమండ్ల విక్రంరెడ్డి, జిల్లా ఖజానా అధికారి నిమ్మ సురేందర్‌రెడ్డి, ఉద్యోగులు లక్ష్మణ్, నర్సయ్య, సచిన్ తదితరుల పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్, డిసెంబరు 23 (ప్రభాతవార్త):** ఆర్‌అండ్‌ఆర్ కాలనీ లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన కుంటికూర కరుణాకర్ ప్రమాదంలో మృతిచెందగా మంగళవారం బాధిత కుటుంబాన్ని రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యుడు దేవి రవీందర్ పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ సర్పంచ్ స్వామి, కిష్టయ్య, శ్రీనివాస్, రమేష్ తదితరులు ఉన్నారు.

## దివ్యాంగులకు రూ.6 వేల పింఛన్ ఇవ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న కెమ్మసారం అశోక్

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి దివ్యాంగునికి రూ.6 వేల పింఛన్ ఇవ్వాలని లేదంటే జనవరి 5న సచివాలయం ముట్టడిస్తామని దివ్యాంగుల స్వేచ్ఛ సంఘం జిల్లా అధ్యక్షులు కెమ్మసారం అశోక్ హెచ్చరించారు. మంగళవారం సిద్దిపేటలో దివ్యాంగుల సంక్షేమ సంఘం సమావేశం నిర్వహించి దివ్యాంగులపై కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న వివక్షతపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి రెండు యేండ్లు గడిచిపోతున్న దివ్యాంగులకు పింఛన్ మాత్రం పెంచడం లేదన్నారు. దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ వర్తించేలా యాక్ట తీసుకరావాలన్నారు. దివ్యాంగులకు రావాల్సిన ప్రతి పథకాన్ని అందించాలన్నారు. దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం చేసిన సహించేది లేదన్నారు. కార్యక్రమంలో విహెచ్ఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ దండు శంకర్, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం




రైతుల నష్టాలు, కష్టాలను నృత్యా రూపంలో ప్రదర్శిస్తున్న విద్యార్థులు

**సిద్దిపేట అర్బన్, డిసెంబరు 23, ప్రభాతవార్త :** రైతులే దేశానికి వెన్నుముకలాంటివారని ప్రిన్సిపాల్ ఎర్రబోలు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని స్పైస్ వరల్డ్ స్కూల్‌లో మంగళవారం జాతీయ రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనం తినే ప్రతి మెతుకు వెనుక ఒక రైతు పడ్డ కష్టం చెమట చుక్కలు ఉన్నాయన్నారు. అందరికీ అన్నం పెడుతున్న రైతు రాజులా మారాలన్నారు. ఎండనక, వాననక, పగలనక, రాత్రినక ఆహర్నిశలు శ్రమించి దేశానికి అన్నం పెడుతున్న రైతుల నష్టాలు, కష్టాలను విద్యార్థులు నృత్యాలతో అద్భుతంగా ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎర్రబోలు రాజారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**గజ్వేల్, డిసెంబరు 23 (ప్రభాతవార్త):** పట్టణంలోని ఇన్‌ఫాంట్ జీసస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఫాదర్ ప్రభుదాస్ ఆధ్వర్యంలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య తిథిగా ఫాదర్ బాలస్వామి హాజరై విద్యార్థులకు, తల్లిదండ్రులకు క్రిస్మస్ సందర్భంగా ఆశీర్వాదం ఇచ్చారు. ఇందులో భాగంగా ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, జ్యోత్స్నదేవి, స్రవంతి, సౌందర్య, స్నేహ, శిరీష, అనూష, ప్రత్యూష, బాలమణి, శారద, శైలజ, మాధురి, పూజ, మమత, ప్రవీణ్, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.



క్రిస్మస్ సంబరాల్లో పాల్గొన్న విద్యార్థులు

## నూతన సర్పంచ్‌ను సన్మానించిన ఎంపి



సర్పంచ్ శ్రీనివాస్‌రావును సన్మానిస్తున్న ఎంపి సురేశ్‌శెట్కార్ దృశ్యం

**సిర్గాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్ సర్పంచ్‌గా శ్రీనివాస్‌రావు బాధ్యతలు స్వీకరించి గ్రామాభివృద్ధికి చేయనున్న పనులపై వివరించారు. సోమవారం సర్పంచ్ శ్రీనివాస్‌రావుపాటిల్, ఉపసర్పంచ్ బిక్షపతియాదవ్, 11మంది వార్డుసభ్యులచే ఎంపిడిఓ శారదాదేవి ప్రమాణస్వీకారం చేయించారు. ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డిల సహకారంతో గ్రామాన్ని అన్నిరంగాల్లో తీర్చిదిద్ది, ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపట్టి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దుతానన్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన పాదయాత్రికులు



నూతన సర్పంచ్‌లను సన్మానిస్తున్న పాదయాత్ర బాధ్యులు

**మనూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని పలుగ్రామాల సర్పంచ్‌లను ప్రతి ఏటా మహారాష్ట్రలోని గానుగాపూర్‌కు పాదయాత్రగా వెళ్లే పాదయాత్రికుల బృందం మంగళవారం ఘనంగా సన్మానించారు. సర్పంచ్ బిరాదర్ దత్తు, గంపలి రమ్యాసిద్దారెడ్డి, బాదలుగౌడ్ మమతనరసింహులు, విష్ణువర్ధన్‌రెడ్డి, బసిరెడ్డి, అంజాగౌడ్‌లను శాలువా, పూలమాలలతో సత్కరించి జ్ఞాపికలను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటరామిరెడ్డి, డాక్టర్ అమృత్, శివకుమార్, శ్రీకాంత్‌రెడ్డి, సుధాకర్, అశోక్, కృష్ణమూర్తి, దత్తుగౌడ్, చంద్రకాంత్, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ దత్తును అభినందించిన ఎంపి శెట్కార్



దత్తుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపి సురేష్‌కుమార్‌శెట్కార్

**మనూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని దోసపల్లి గ్రామ సర్పంచ్ బిరాదర్ దత్తు మంగళవారం ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోగా ఎంపి సర్పంచ్‌ను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించాలని సర్పంచ్‌కు ఎంపి సూచించారు. కార్యక్రమంలో డీలర్ అశోక్, నారాయణ, సత్యనారాయణ, జయరాజ్, శరణప్ప తదితరులు పాల్గొన్నారు.

## అన్నదమ్ములను ఏకంచేసిన పంచాయతీ ఎన్నికలు

**సిర్గాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ఎన్నికలు స్నేహితులను, బంధువులను పక్కింటివారిని దూరం చేస్తాయని పేపర్లలో చదివి, టివిల్లో వీక్షిస్తూ ఉంటాము. కాని ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికలు మనస్పర్థలతో దూరదూరంగా ఉంటున్న సోదరులను ఒక కాడికిచేసిన సంఘటన మండలపరిధిలోని మాసాన్‌పల్లిలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... మాసాన్‌పల్లి పంచాయతీ ఎన్నికలో లింగంపల్లి సాయిలు బిఆర్‌ఎస్ మద్దతులో సర్పంచ్‌గా ఎన్నికల బరిలో నిలువగా ఏళ్ల తరబడి పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే రీతిలో ఉన్న సోదరుడు బాగయ్య సోదరుడి విజయం కోసం సాయిలుకు మద్దతు పలుకుతూ ఎన్నికల ప్రచారం చేయగా 12 ఓట్ల మెజార్టీలో సాయిలు సర్పంచ్‌గా విజయం సాధించారు. సాయిలు సర్పంచ్‌గా విజయం సాధించేందుకు కృషిచేసిన బాగయ్యను, సర్పంచ్ సాయిలును ఒకే శాలువాతో ఇద్దరిని కలిపి బిఆర్‌ఎస్ శ్రేణులు సత్కరించి అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## జనరల్ స్థానంలో దళితుడికి పట్టం



వార్డు సభ్యులతో నూతన సర్పంచ్ ల్యాగల అశోక్

**సదాశివపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండలంలోని ఇబ్రహింపూర్ గ్రామంలో జనరల్ స్థానంలో దళితుడికి పట్టం కట్టారు.ప్రజా సేవకుడిగడా గుర్తింపు పొందిన ల్యాగల అశోక్ గ్రామానికి చేసిన సేవలే జనరల్ స్థానంలో దళితేతర నాయకుడితో పోటీ పడి విజయం సాధించాడు.గ్రామ సంఘంలో సిఎ గా పని చేసిన అశోక్ సర్పంచుగా గెలవడం పట్ల పలువురు అభినందించారు.గ్రామస్థులు తనపై భారం వుంచి గెలిపించినందుకు ఆయన వారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇబ్రహింపూర్ గ్రామాభివృద్ధికి తాను సేవకుడిగా పని చేస్తానన్నారు.గ్రామంలో సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖా మంత్రి దామోదర రాజనర్సింహ్మ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తానన్నారు.తన గెలుపుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలిపారు.

## నట్టల నివారణ మందుల పంపిణీ

**చౌటకూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులో మంగళవారం ఉచిత నట్టల నివారణకై ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించినట్లు మండల పశువైద్యాధికారి డాక్టర్ విశాల్ తెలిపారు. ఈసందర్భంగా శిబిరానికి గ్రామ సర్పంచ్ పార్కల రాంరెడ్డి హాజరై గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందు తాగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నెల 23వ తారీఖు నుంచి 31వ తేదీ వరకు అయా గ్రామాల్లోని మూగజీవాలకు నట్టల నివారణ మందులను తాగించడం జరుగుతుందని డాక్టర్ విశాల్ పేర్కొన్నారు. మూగజీవాల పెంపకందారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంగళవారం 430 మేకలకు, 70గొర్రెలకు నట్టల నివారణ మందు తాగించినట్లు వివరించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దమ్మి నాగరాణికృష్ణ, వార్డుసభ్యులు గోరెమియా, దప్పు అశోక్, చక్రపాణి, నరేందర్‌గౌడ్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ ప్రభాకర్, పెంపకందారులు గుండయ్య, కిష్టయ్య పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యం

**-మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**

**గజ్వేల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
గజ్వేల్ మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి గెలువడం అభినందనీయమని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ పేర్కొన్నారు. మంగళవారం దాతర్‌పల్లి గ్రామ సర్పంచ్, పాలక వర్గ సభ్యులను సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపి నాయకులు బారు అరవింద్, రాజ్ కుమార్‌లు నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బాసు దివ్య రిజ్‌కుమార్, ఉపసర్పంచ్ బారు నాగలక్ష్మితో పాటు పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ దాతర్‌పల్లి గ్రామంలో యువత కలిసికట్టుగా ఉండి బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించడం సంతోషంగా ఉందన్నారు. బిజెపితోనే అభివృద్ధి సాధ్యమని, కేంద్ర ప్రభుత్వం 75 శాతం నిధులను గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం వెచ్చిస్తుందన్నారు. ఎంపి రఘునందన్‌రావు సహకారంతో దాతర్‌పల్లి గ్రామానికి నిధులు మంజూరు చేయించేందుకు కృషిచేస్తానన్నారు. గజ్వేల్ మండలంలోనే మొదటగా బిజెపి సర్పంచ్‌తో బోని కొట్టామని, రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎవరు ప్రలోభాలకు గురిచేసినా లొంగవద్దని, కేంద్రంలో బిజెపి అధికారంలో



దాతర్‌పల్లి సర్పంచ్, ఉపసర్పంచ్‌లను సన్మానిస్తున్న గాడిపల్లి భాస్కర్

ఉందని, ఎవరు ఎన్ని కుట్రలు చేసినా గ్రామాన్ని అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉంటుందన్నారు. గ్రామ సర్పంచ్‌కు అన్ని విధాలుగా బిజెపి నాయకత్వం అండగా ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బాసు దివ్య రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ బారు నాగలక్ష్మి అరవింద్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మనోహర్‌యాదవ్, రాష్ట్ర సీనియర్ నాయకులు వెంకటరమణ, కుడిక్యాల రాములు, బండారు మహేష్, బిజెపి మండల అధ్యక్షుడు అశోక్‌గౌడ్, నాయిని సందీప్‌కుమార్, నత్తి శివకుమార్, సత్యనారాయణ, మహిళా మోర్చా సభ్యులు, బిజెపి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పొట్పల్లి శివారులో 3.20 కోట్లతో వంతెన నిర్మాణం



పొట్పల్లి శివారులో వంతెన నిర్మాణం కొనసాగుతున్న దృశ్యం

**సిర్గాపూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని పొట్పల్లి గ్రామ శివారులోని వాగుపై 3.20 కోట్ల రూపాయలతో వెంతెన నిర్మాణం పనులు చురుకుగా కొనసాగుతున్నాయి. నిర్మాణంలో భాగంగా పునాదుల్లో రాళ్లు తేలడంతో రాళ్లను మోటార్ల సహాయంతో పైకి తోడేస్తున్నారు. 6పిల్లర్లతో వంతెనను నిర్మాణం చేస్తున్నారు. వంతెన నిర్మాణం పనులు పూర్తయితే రానున్న వర్షాకాలంతో ఇన్నాళ్లు వాహన చోదకులు, ప్రయాణికులు, రైతులు పడ్డ కష్టాలు తొలగిపోతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## సదాశివపేటలో చేపల మార్కెట్ ఏర్పాటుకు కృషి

**-టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి**



ఊభ చెరువులో చేపలు వదులుతున్న నిర్మలాజగ్గారెడ్డి

**సదాశివపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
సదాశివపేటలో చేపల మార్కెట్ ఏర్పాటుకు కృషి చేస్తానని టిజిఐఐసి చైర్మన్ నిర్మలాజగ్గారెడ్డి అన్నారు. మంగళవారం ఆమె సదాశివపేటలోని ఊభ చెరువులో చేపపిల్లలను వదలడం జరిగింది. ఈసందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టడం జరిగిందన్నారు. మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానన్నారు. ఊభ చెరువులో 56వేల చేపపిల్లలను వదలడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బాలరాజు, సిడిసి చైర్మన్ గడిల రామ్‌రెడ్డి, మత్స్యశాఖ సదాశివపేట పట్టణ అధ్యక్షులు, జిల్లా డైరెక్టర్ హనుమంతు, ప్రధాన కార్యదర్శి నల్ల శంకర్, ఉపాధ్యక్షులు నల్ల సుధాకర్, కాంగ్రెస్ పట్టణ మండల అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ చాట్ల సిద్ధన్న, కాంగ్రెస్ నాయకులు పిల్లోడి విశ్వనాథం, కంది కృష్ణ, పట్నం సుభాష్, కొత్తగొల్ల చంద్రశేఖర్, కోడూరు శరత్‌చంద్ర, సజ్జి, మున్సిపల్ కమిషనర్ శివాజీ, మత్స్యశాఖ ఏడి సుదర్శన్‌రెడ్డి, సర్పంచులు ఒగ్గు శ్రీనివాస్, ఆశిరెడ్డి, షాబుద్దీన్, చిరు, రాములుగౌడ్, రమేష్, సుభాష్, మత్స్య సహకారసంఘం అధ్యక్షుడు చాపల హనుమంతు, కార్యదర్శి నల్ల శంకర్, ఉపాధ్యక్షుడు నల్ల సుధాకర్, సంఘం డైరెక్టర్ చాపల అనిల్, నల్ల నర్సిములు, నల్ల శ్రీనివాస్, పెద్ద శంకర్, హాజీ, రాజు, తుల్జారం, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతను పాటిద్దాం

**-వాహనచోదకులకు ఎస్‌ఐ రవిగౌడ్ సూచన**

**కల్హేర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ప్రతి వాహనచోదకులు, బాటసారులు రోడ్డునిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేస్తూ క్షేమంగా తమ ఇళ్లకు చేరుకోవాల్సిన అవసరం ఉందని ఎస్‌ఐ రవిగౌడ్ సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనచోదకులు వేగపరిమితితో వాహనాన్ని తోలాలని, హెల్మెట్‌ను విధిగా ధరించాలని, కారును నడిపేవారు సీటు బెల్టును పెట్టుకోవాలని, వాహనాన్ని నడిపే సమయంలో సెల్‌ఫోన్ ఉపయోగించరాదని, మద్యంతాగి వాహనాలను తోలకూడదన్నారు. తమకు, వాహనాలకు సంబంధించిన పత్రాలను అందుబాటులో పెట్టుకుని వాహనాలను రోడ్ల మీదకు తేవాలన్నారు.

## సీజ్ చేసిన ఇసుక నిల్వల వేలం

**-తహసీల్దార్ కిష్టయ్య**

**చౌటకూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని శివంపేట, సరాఫ్‌పల్లి గ్రామాలల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక కుప్పలను మంగళవారం వేలంపాట నిర్వహించారు. రెవిన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో జిపిఓ ఈశ్వర్‌ల సమక్షంలో వేలం పాట కొనసాగింది. అక్రమంగా ఇసుకను దంప్‌చేసుకుని అమ్ముకుంటూ అక్రమ ఆర్జన చేస్తున్నట్లు తెలుసుకున్న రెవిన్యూ అధికారులు వారంరోజుల క్రితం ఇసుకను సీజ్ చేశారు. ఉన్నతాధికారుల సూచనల మేరకు శివంపేటలో సీజ్ చేసిన 17ట్రాక్టర్ల ఇసుకను 26వేలకు, సరాఫ్‌పల్లిలో సీజ్‌చేసిన 6ట్రాక్టర్ల ఇసుకను 10వేల రూపాయలకు వేలంపాట నిర్వహించారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠినచర్యలు తప్పవని తహసీల్దార్ కిష్టయ్య హెచ్చరించారు.

## పిహెచ్‌సి ముందు ఆశావర్కర్ల ధర్నా



పిహెచ్‌సి ముందు ధర్నా చేస్తున్న ఆశావర్కర్లు

**జోగిపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో మండల పరిధిలోని తాలెల్మ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ముందర మంగళవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు అందోలు డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ ఆశావర్కర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని, ఈఎస్‌ఐ, ఈపిఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు రావాల్సిన మూడేళ్ల లెప్రసీసర్వే బిల్లులను వెంటనే ఇవ్వాలని కోరారు. ఈసందర్భంగా వారంతా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేశారు.

## పాదయాత్రకు వెళ్తున్న భక్తులకు సన్మానం

**సదాశివపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
వెంకటాపురం శ్రీరామా కళామందిరం నుండి కురుమల కులదైవం అయిన కొమురవెల్లి మల్లన్నస్వామి దర్శనార్థం మంగళవారం పాదయాత్రగా వెళ్తున్నటువంటి వెంకటాపూర్ గ్రామస్థులను సదాశిపేట శంభులింగేశ్వర ఆలయం వద్ద కలిసిన కురుమ యువనాయకుడు పెద్దగొల్ల భరత్‌కురుమ ఈ కార్యక్రమంలో పాల్గొని వారి పాదయాత్ర కొమురవెల్లి మల్లన్నస్వామి ఆశీర్వాదంతో విజయవంతంగా పూర్తి చేసుకొని కొమురవెల్లి మల్లన్నస్వామి ఆశీర్వాదాలు పొందవలసిందిగా కోరుతూ పాదయాత్రగా వెళుతున్నటువంటి ఒగ్గు వెంకటేశం, గడ్డం సత్యనారాయణ, ఒగ్గు మల్లేశం, ఒగ్గు సుభాష్, ఒగ్గు చిన్న మల్లేశం, ఒగ్గు శ్రీకాంత్, గొల్లశీను మాచిరెడ్డిపల్లి దత్తు, ప్యాట నరేష్‌లను శాలువాలతో సత్కరించడం జరిగింది. వెంకటాపూర్ గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉల్లిపంట సాగుపై రైతులకు శిక్షణ

**మనూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తుమ్నూరు రైతు వేదికలో రైతులకు ఉద్యానవన శాఖ అధికారులు ఉల్లిపంట సాగుపై మంగళవారం శిక్షణాతరగతులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతువిజ్ఞానకేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర ఎ.నిర్మల, డాక్టర్ కె.అరుణ హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా ఉల్లిపంటను సాగు చేస్తున్న రైతులకు ప్రోత్సాహకాలు అధికారులు అందచేశారు. ఉల్లి పంట సాగులో పాటించాల్సిన యాజమాన్య పద్ధతులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఉల్లిపంట సాగవుతున్న వ్యవసాయ పొలాలను సందర్శించి పంటకు సోకిన రసంపీల్చే తెగులు నివారణకు వేపనూనె, జిగురు అట్టలను రైతులకు అందచేశారు. కార్యక్రమంలో రైతువిజ్ఞానకేంద్రం సంగారెడ్డి జిల్లా శాస్త్రవేత్తలు, ఉద్యానవనశాఖ అధికారిణి కె.మౌనికరెడ్డి, హెచ్‌ఈఓ శ్రీకాంత్‌రెడ్డి, కె.విఠల్, తుమ్నూర్ సర్పంచ్ సంజీవులు, ముగ్దంపూర్ సర్పంచ్ పి.మోహన్‌రెడ్డి, రానాపూర్ సర్పంచ్ సంగారెడ్డి, మాజీసర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రమేష్, పీరారెడ్డి, సంగారెడ్డి, రామ్‌రెడ్డి, సిద్దన్న, నరేందర్, రైతులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన బోరంచ రోడ్డు

**-చెట్ల పొదల్లో మూసుకుపోయిన సూచిక బోర్డు**



ప్రమాదకంగా మారిన బోరంచకు వెళ్లే రోడ్డు

**మనూర్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన మనూర్ నుంచి మండల పరిధిలోని రాయిపల్లికి వెళ్లే రోడ్డు బోరంచ గ్రామం వద్ద ప్రమాదకరంగా మారంది. రాయిపల్లి, లింగంపల్లి నుంచి బోరంచ గ్రామం మీదుగా మనూర్‌కు నిత్యం వందలాది వాహనాలు తిరుగాడుతూ ఉంటాయి. బోరంచ గ్రామంలోని స్వయంభూ నల్లపోచమ్మ ఆలయానికి ఆయా ప్రాంతాల నుంచి భక్తులు అమ్మవారి దర్శనానికి వస్తూ ఉంటారు. బోరంచ, సిందోల్ మధ్యలోగల రోడ్డు మధ్యలో పగుళ్లు రావడంతో అటుగుండా ప్రయాణం చేయడం ప్రాణసంకటంగా మారిందని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు.

**చెట్ల పొదల్లో మూసుకుపోయిన సూచిక బోర్డు...**
న్యాల్‌కల్ మండలంలోని మెటల్‌కుంట-రాయిపల్లి మీదుగా నారాయణఖేడ్‌కు వెళ్లే రోడ్డులోని సూచిక బోర్డులు చెట్ల, ముళ్లపొదల్లో మూసుకుపోయాయి. అటుగుండా కొత్తగా ప్రయాణించే వారికి సూచిక బోర్డులు కనబడక ఎటు వెళితే ఏ ఊరు వస్తుందో తెలియక తికమకపడుతూ పరేషాన్ అవుతున్నారు. రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను, పొదల్లో మూసుకుపోయిన బోర్డులు ప్రయాణికులకు కనబడేలా చేయాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## బంజార సర్పంచ్‌లను సన్మానించిన టీబేస్



సర్పంచ్‌లను సన్మానిస్తున్న గోవింద్‌మహారాజ్, టీబేస్ నాయకులు

**జహీరాబాద్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన బంజార సర్పంచ్‌లను, ఉపసర్పంచ్‌లను, వార్డుసభ్యులను బంజారాల గురువు గోవింద్ మహారాజ్, టీబేస్ నాయకులు మంగళవారం పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిబేస్ రాష్ట్ర అధ్యక్షులు పిపి రాథోడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తులసీరామ్ రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు హీరులాల్ చౌహాన్, మాజీ జడ్పిటిసి సభ్యులు కిషన్‌రావుపవార్, సంగారరెడ్డి మార్కెట్‌కమిటీ చైర్మన్ రామ్చందర్, జిల్లా అధ్యక్షులు మంజ్యానాయక్, డివిజన్ అధ్యక్షులు రమేష్ బానోత్, ప్రధాన కార్యదర్శి జైసింగ్ జవాన్, గౌరవ అధ్యక్షులు దేవిసింగ్ రాథోడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అర్జున్ చౌహాన్, జిల్లా ఎఐబిఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్‌నాయక్‌పవార్, పట్టణ ఎస్‌ఐ వినయ్‌కుమార్, జగదీశ్వర్, న్యాల్‌కల్, ఝరాసంగం మండలాల విద్యాధికారులు మారుతి రాథోడ్, శ్రీనివాస్ బానోత్, బంజారా భవన్ చైర్మన్ మోతిరామ్ రాథోడ్, మోతిమాత ఆలయకమిటీ చైర్మన్ కేషసింగ్ రాథోడ్, సర్పంచ్‌లు ప్రేమ్‌సింగ్ రాథోడ్, చందర్ పవార్, హరిసింగ్ రాథోడ్, కిషన్‌లను ఘనంగా సన్మానించారు.

## సర్పంచ్ దంపతులను సన్మానించిన నటరాజ్‌రెడ్డి

**చౌటకూరు, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని గంజోగిపేటగ్రామ సర్పంచ్ కుమ్మరి నవనీత అశోక్‌లను ఫస్ట్‌మీస్ కంపెనీ ఎంఇ మొండెద్దుల నటరాజ్‌రెడ్డి పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. మండలపరిధిలోని కోర్పోలు గ్రామసర్పంచ్‌గా బచ్చుగూడెం సునీత ప్రవీణ్‌రెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరిస్తూ గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలనసాగిస్తానని హామీచేశారు.

## అపర పండరీపురం.. హరే రామమయం...



అందంగా ముస్తాబుచేసిన శ్రీపాండురంగని ఆలయం

**మర్కుక్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
పాండురంగ ఆశ్రమం శతకోటి హరేరామ నామజప యజ్ఞానికి అంగరంగవైభవంగా ముస్తాబైంది. ఈనెల 24వ తేదీ బుధవారం మొదలై 31వ తేదీ బుధవారం వరకు అఖండ హరేరామ నామ సప్తాహము, శతకోటి హరేరామ నామజపయజ్ఞం వైభవోపేతంగా నిర్వహించనున్నారు. స్వామివారి ప్రేరణతో ఆయా గ్రామాల్లో ప్రతి ఏకాదశి నగర సంకీర్తనతో పాటు రోజు హరేరామ నామజపాన్ని చేసి ఆయాభక్తులు 121కోట్ల హరేరామ మహామంత్రాన్ని నిర్విఘ్నంగా పూర్తిచేశారు. ఈసందర్భాన్ని పురస్కరించుకొని ఆశ్రమంలో మహానామ సంకీర్తన యజ్ఞం జరుగుతుంది. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లా చెందిన సర్వ లక్ష్మమ్మ ఆధ్వర్యంలోని 100మంది బృందం ప్రతిరోజు పాల్గొంటారు. సుమారు 500 నుంచి 800 వరకు భక్తులు సంకీర్తనయజ్ఞంలో పాల్గొననున్నారు. సప్తాహంలో భాగంగా సోమవారం 29వ తేదీ పుష్య శుద్ధదశమి ఆశ్రమ వార్షికోత్సవం రోజు ప్రత్యేకపూజలు నిర్వహిస్తారు. మంగళవారం 30న వైకుంఠ ఏకాదశి అన్ని గ్రామాల భగవత్ సేవా సమాజం శాఖల సమ్మేళనం కన్నుల పండుగగా జరగనుంది. ఈ మహాయజ్ఞంలో పాల్గొనే భక్తులకు ఫలహారం, తేనీరు, భోజన వసతులు అందుబాటులో ఉంటాయి.

## ఆత్మరక్షణకు విద్యార్థులు కరాటే నేర్చుకోవాలి

**-కళాశాల ప్రిన్సిపాల్ కె.సత్యయ్య**



విద్యార్థులకు కరాటేశిక్షణ ఇస్తున్న జాతీయ కరాటేశిక్షకులు బాగయ్య

**అల్లాదుర్గం, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
ఆత్మరక్షణ కోసం ప్రతి ఒక్క విద్యార్థి కరాటే నేర్చుకోవాల్సిన అవసరం ఉందని మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యయ్య పేర్కొన్నారు. అల్లాదుర్గం సిఐ రేణుకరెడ్డి సౌజన్యంతో మంగళవారం విద్యార్థులకు కరాటేపై జాతీయ కరాటే ఛాంపియన్ బాగయ్య శిక్షణ ఇచ్చారు. విద్యార్థులు ఆత్మరక్షణకు కరాటే నేర్చుకునేందుకు ప్రతి బుధవారం, శనివారం శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని, విద్యార్థినులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు తుకారం, శ్యామ్‌రావు, రవికుమార్, రవీందర్, నరసింహారెడ్డి, శివకుమార్, శంకర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నట్టల నివారణ మందులు

**సదాశివపేట, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండలంలోని అన్ని గ్రామాలలో నేటి నుంచి గొర్రెలు మేకలకు తాపే కార్యక్రమం నిర్వహించబడుతుందని సదాశివపేట మండల పశువైద్యాధికారి సంతోష్‌కుమార్ తెలిపారు. మంగళవారం మద్దికుంట, నందికంది, పొట్టిపల్లి గ్రామాలలో 723గొర్రెలకు, 138 మేకలకు నట్టల నివారణ మందుతాగించడం జరిగిందన్నారు. సకాలంలో నట్టలనివారణమందులు త్రాగించడం వలన జీవాలలో నట్టలు నివారించబడి ఆరోగ్యంగా ఎదుగుతూ ఉంటాయన్నారు. కార్యక్రమంలో సుజాత, నిర్మల, లింగమయ్య, ఆరిఫ్, బాసీత్, రమేష్, యాదయ్యలు పాల్గొన్నారు.

## గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు

**వర్గల్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చౌదరిపల్లి, అనంతగిరిపల్లి, మజీద్‌పల్లి గ్రామాల్లో పశు వైద్యాధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఆయాగ్రామాల సర్పంచులు మేకలు, గొర్రెలకు నట్టల నివారణ మందులను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చౌదరిపల్లి సర్పంచ్ లింగ రవి, మాజీ ఎంపిపి మోహన్, అనంతగిరిపల్లి సర్పంచ్ కాయిత రవికుమార్, మజీద్‌పల్లి సర్పంచ్ లింగ చెన్నయ్య, పశువైద్యాధికారులు సర్వోత్తమ్, సృజన, సిబ్బంది మంజుల, మీన, వెంకటరాజ్యం, రాములు, ఆయాగ్రామాల ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయం వద్ద పులిహోర పంపిణీ

**గజ్వేల్ టౌన్, డిసెంబరు 23, ప్రభాతవార్త:**
గజ్వేల్ పట్టణంలోని అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద మంగళవారం పులిహోర పంపిణీచేశారు. కొమురవెల్లి దేవస్థానం డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, అత్తెల్లి లక్ష్మయ్యలతోపాటు మాట్లాడుతూ పట్టణానికి చెందిన నేతి రాజయ్య, సరస్వతిల జ్ఞాపకార్థం వారి కుమారులు నేతి వెంకటేశం, ఆంజనేయులు, శంకర్, సంతోష్, వేణుగోపాల్‌లు పులిహోర పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో గంగిశెట్టి వెంకటేశం, కైలాస ప్రశాంత్, గంగిశెట్టి ఉమేష్, గందె సంతోష్, నేతి శ్రీనివాస్, తోట శ్రీనివాస్, గందె శ్రీను, సరిపురం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.